

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ఆ వెలుగు కారణం
నేనవ్వడం ఆనందం
- సీఎం చంద్రబాబు
7

# పదండి.. రికార్డు సృష్టిద్దాం



- 5 లక్షల మంది యోగాసనాలతో వరల్డ్ రికార్డు ఖాయం
- యోగా అందరి జీవితాల్లో భాగం చేసేలా ప్రణాళిక
- ఆర్కే బీచ్ వేదికగానాగే యోగా డేపై సీఎం అత్యున్నతస్థాయి సమీక్ష
- క్షేత్రస్థాయిలో సన్నద్ధతను సమీక్షించిన సీఎం చంద్రబాబు నాయుడు

2

## అంతర్జాతీయ యోగా డే సర్వం సిద్ధం!



- 5 లక్షలమంది ఒకేచోట యోగా చేసేందుకు వేదికైన విశాఖ
- నాకు నచ్చిన నగరం విశాఖ...
- ప్రజలు చాలా క్రమశిక్షణతో ఉంటారు
- యోగా అందరి జీవితాల్లో భాగంకావాలి
- విశాఖ యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం
- విద్యార్థి దశనుంచే యోగా అలవాటు కావాలి
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

2

## కార్యకర్తలూ.. కాలర్ ఎగరేసి చెప్పండి

- ఏడాదిలో ఎంతో చేశాం.. మరెంతో చేస్తాం
- సాధించిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- ఇకపై కార్యకర్త అలగడు.. పార్టీ ఓడిపోదు
- 8 జిల్లాలతో విశాఖ ఎకనమిక్ కారిడార్
- మరో ముంబైగా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దుదాం
- ఉమ్మడి విశాఖ కార్యకర్తల సమీక్షలో టీడీపీ అధినేత చంద్రబాబు

3





## యోగా దినోత్సవ వేడుకలకు హాజరయ్యే... విద్యార్థుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు

3

- అధికారులకు మంత్రి లోకేష్ సూచన
- విశాఖలో సమీక్షలో పాల్గొన్న మంత్రి



*టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తండ్రి పల్లా సింహాచలం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో సోమవారం విశాఖ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు, పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పల్లా శ్రీనివాస్ కుటుంబీకులను పరామర్శించారు.*

2

# వైసీపీ మేనిఫెస్టో.. కూటమి మేనిఫెస్టో అమలులో ఏది బెస్టో?

### విజయవాడ ప్రెస్ క్లబ్‌లో బహిరంగ చర్చకు సిద్ధమా? - వర్ధెల్లి మురళికి గురజాల మాల్యాద్రి సవాల్

- 85శాతం మేనిఫెస్టో హామీలకు ఎగనామం పెట్టిన జగన్ పాలన
- అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి.. నాన్న బుడ్డిలోనుంచి రూ.లక్ష కొట్టేశారు
- డ్రైవర్‌కు రూ.10 వేలు ఇచ్చి.. డీజిల్, పెట్రోల్ ధరలుపెంచి రూ.లక్ష కొట్టేశారు
- మత్స్యకారులకు రూ.10 వేలు ఇచ్చి.. 217 జీవోతో మత్స్యకార వృత్తిని దెబ్బతీశారు
- ఇలా రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేసిన జగన్‌ది మోసకారి సంక్షేమం కాదా?
- అంతేకాక బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లు దారి మళ్లించారు
- నవరత్నాల్ని నవ మోసాలు చేసిన పేదల ద్రోహి జగన్
- తొలి ఏడాదే 70శాతం హామీలన్నీ అమలు చేసింది కూటమి ప్రభుత్వం తప్ప మరే ప్రభుత్వం లేదు
- నాడు అమ్మ ఒడికి రూ.13 వేలిస్తే.. నేడు తల్లికి వందనం పథకం కింద రూ.26 వేల నుంచి రూ.52 వేల వరకు ఇచ్చాం.
- నాడు తొలి ఏడాది పింఛన్ రూ.250పెంచితే.. నేడు తొలి ఏడాదే రూ.1000 పెంచారు
- నాడు రైతు భరోసా రూ.7,500 ఇస్తే.. నేడు అన్నదాత సుఖీభవ కింద రూ.14,000 ఇస్తున్నాం
- నాడు పెట్టుబడులను పొరుగు రాష్ట్రాలకు తరిమేస్తే.. నేడు తొలి ఏడాదే రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారు
- నాడు మెగా డిఎస్సీపై మాట తప్పి మడమ తిప్పితే.. నేడు తొలి ఏడాదే 16,347 ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారు
- సహవాస దోషంతోనే కొమ్మినేని శ్రీనివాస్ జైలుపాలయ్యారు
- పాలిచ్చే గోవును పోగొట్టుకొని.. తన్నే దున్నపోతును తిరిగి ప్రజలు తెచ్చుకోరు
- జగన్ ముఠా పగటి కలలు.. అబద్ధాలు.. బెదిరింపులు మానుకొని ప్రజాస్వామ్యం దారిలోకి మారకపోతే ఇక భవిష్యత్తు లేదు
- 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్న చందంగా వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం -23

5

# పదండి.. రికార్డు సృష్టిద్దాం

- అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం
- 5 లక్షల మంది యోగాసనాలతో వరల్డ్ రికార్డు ఖాయం
- యోగా అందరి జీవితాల్లో భాగం చేసేలా ప్రణాళిక
- ఆర్కే బీచ్ వేదికగాసాగే యోగా డేపై సీఎం అత్యున్నతస్థాయి సమీక్ష
- క్షేత్రస్థాయిలో సన్నద్ధతను సమీక్షించిన సీఎ చంద్రబాబు నాయుడు




విశాఖ (చైతన్య రథం): విశాఖలో 21న తలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు సోమవారం విశాఖ వచ్చిన సీఎం చంద్రబాబు.. ఆర్కే బీచ్‌నుంచి రుషికొండ సమీపంలోని గీతం యూనివర్సిటీ వరకూ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అనంతరం ఆంధ్రా యూనివర్శిటీ క్యాంపస్ మైదానంలో చేసిన ఏర్పాట్లనూ సీఎం పరిశీలించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో అత్యున్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అంతర్జాతీయ యోగా డే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఏవిధంగా చేస్తున్నారనే అంశంపై అధికారులనుంచి సమాచారం తీసుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారుల నుంచి సూచనలు తీసుకున్నారు. యోగా డేను ప్రపంచరికార్డు సాధించేలా నిర్వహించేందుకు అవసరమైన అంశాలపై దిశా నిర్దేశం చేశారు.

## యోగా డే డిక్లరేషన్ చేద్దాం

యోగా డే నిర్వహణపై నిర్వహించిన అత్యున్నతస్థాయి సమీక్షలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ఇంటర్నేషనల్ యోగా డే డిక్లరేషన్ చేద్దాం. యోగా అనేది నిత్య జీవితంలో భాగంగా మారేలా కృషి చేద్దాం. విశాఖలో చారిత్రక వేడుకకు నాంది పలుకుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లమంది వరకు యోగా డేలో పాల్గొంటారని అంచనా వేస్తున్నాం. 5 లక్షల మందితో యోగా చేయడానికి విశాఖ వేదికైంది. ఆర్కే బీచ్‌నుంచి భోగాపురం వరకూ యోగా డే నిర్వహణకు అనువైన ప్రాంతముంది. దేశంలో ఇలాంటి ప్రదేశం మరెక్కడా లేదు. విశాఖలో జరిగే కార్యక్రమంతో గిన్నిస్ రికార్డుకు ప్రయత్నిస్తున్నాం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా, రాకుండా ఏర్పాట్లు చేస్తున్నాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## యోగా అందరి జీవితాల్లో భాగం చేసేలా ప్రణాళిక

'యోగా డే నిర్వహణకు సంబంధించి భారతీయ నౌకాదళం కూడా 11 నౌకల్ని ఆర్కే బీచ్ సమీపంలో ప్రదర్శించనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అధికారులకు దిశానిర్దేశం చేస్తూ "ప్రాక్టీస్ చేసినవాళ్లే యోగాడేలో పాల్గొంటారు. ప్రజా ఉద్యమంగా యోగాను ముందుకు తీసుకెళ్లాలి. ప్రధానికి ఇచ్చిన మాట ప్రకారం యోగా నిర్వహణకు ప్రణాళికను రూపొందించాం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయాలి. అందరం కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. 607 వార్డ్ సచివాలయాల సిబ్బంది సమన్వయం చేసుకోవాలి. 326 కంపార్టమెంట్లల్లో యోగాసనాలు వేసేలా ప్రణాళిక చేశాం. పార్కింగ్, టాయిలెట్ల ఏర్పాట్లల్లో ఇబ్బంది రాకుండా చూసుకోవాలి. యోగా డే కార్యక్రమంలో పాల్గొనే వారికి ముందుగానే అన్ని వివరాలను అందించాలి. కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్లేంత వరకూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి' అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## 1987 మహానాడును గుర్తు చేసుకున్న సీఎం

అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై సీఎం చంద్రబాబు నిర్వహించిన అత్యున్నతస్థాయి సమీక్షలో 1987 మహానాడుపై ఆసక్తికర ప్రస్తావన వచ్చింది. అప్పుడు కళా వెంకట్రావు ఉన్నారంటూ నాటి సంగతులను సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. సరైన వసతులు లేని సమయంలో కూడా అద్భుతంగా మహానాడును నిర్వహించామన్నారు. నాటి మహానాడుకు ఎంతమంది వస్తారు.. ఎంత దూరం నడుస్తారనేది కూడా ముందుగానే అంచనా వేసుకున్నామన్నారు. హాజరయ్యే వారంతా పసుపు చొక్కాలు వేసుకురావాలని చెప్పామన్నారు. అలా వేసుకురాని వారి చొక్కాలను పసుపు నీళ్ల డ్రమ్ముల్లో ముంచి తడిపి ఇచ్చామంటూ అప్పటి సంగతులను గుర్తు చేసుకున్నారు. సాంకేతికత అందుబాటులో ఉన్న ఈ సమయంలో ఈ తరహా కార్యక్రమాల్ని విజయవంతంగా నిర్వహించవచ్చని సీఎం అన్నారు.

## యోగా డే నిర్వహణపై సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయి పరిశీలన

సోమవారం విశాఖకు చేరుకున్న సీఎం చంద్రబాబు అంతర్జాతీయ యోగా డే నిర్వహించే వేదిక ఆర్కే బీచ్‌లో చేసిన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. వేదికవద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు జారీ చేశారు. తర్వాత ఆర్కే బీచ్ నుంచి రుషికొండ సమీపంలోని గీతం యూనివర్సిటీ వరకూ బీచ్ రోడ్డులో ప్రయాణించి పరిశీలించారు. అటు ఆంధ్రా యూనివర్సిటీ మైదానంలో చేసిన ఏర్పాట్లనూ సీఎం సమీక్షించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా ఐదు లక్షలమంది యోగా డేలో హాజరయ్యేలా చేస్తున్న ఏర్పాట్లను ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షించారు. యోగా డే కోసం చేసిన ఏర్పాట్లను, ప్రధాని పర్యటనకు సంబంధించిన అంశాలను యోగాంధ్ర 2025 నోడల్ అధికారి ఎంటి కృష్ణబాబు సీఎంకు వివరించారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకూ బీచ్‌రోడ్ వెంబడి వివిధ ప్రాంతాల్లో చేసిన ఏర్పాట్లను విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వివరించారు. అంతర్జాతీయ యోగా డేలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సీఎం సూచించారు. అంతర్జాతీయ యోగా డే కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలు హాజరవుతున్నందున ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రధాని సహా ముఖ్యులు పాల్గొంటున్న నేపథ్యంలో భద్రతాపరంగా చేసిన ఏర్పాట్లను అధికారులు సీఎంకు వివరించారు.







చైతన్యరథం

# అంతర్జాతీయ యోగా డే
# సర్వం సిద్ధం!

- 5 లక్షలమంది ఒకేచోట యోగా చేసేందుకు వేదికైన విశాఖ
- నాకు నచ్చిన నగరం విశాఖ...
- ప్రజలు చాలా క్రమశిక్షణతో ఉంటారు
- యోగా అందరి జీవితాల్లో భాగంకావాలి
- విశాఖ యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం
- విద్యార్థి దశనుంచే యోగా అలవాటు కావాలి
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు



విశాఖటప్నం (చైతన్య రథం): విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకేచోట 5 లక్షల మందితో నిర్వహించే కార్యక్రమానికి విశాఖపట్నం వేదికైందని అన్నారు. ఆర్కే బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ వేదికకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ గ్రౌండ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, నేతలతో నోవాటెల్‌లో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

## నాకు నచ్చిన నగరం విశాఖ

'నేను ఎప్పుడూ ఇష్టపడే నగరం విశాఖపట్నం. ఇక్కడ ప్రశాంతత, సానుకూల వైఖరి, మంచికి సహకరించే మనస్తత్వం కలిగిన ప్రజలుంటారు. హుద్‌హుద్ తుఫాన్ వచ్చిన సమయంలో వారంపాటు విశాఖపట్నంలోనే ఉన్నాను. సంయమనంతో సమిష్టిగా ఉండి విపత్తును ఎదుర్కొందామని ప్రజలకు పిలుపునిచ్చా. ప్రజలందరినీ సాధారణ స్థితికి తీసుకొచ్చేవరకు కొన్ని నియమాలు పాటించాలని కోరితే అంతా పాటించారు. ఆ సమయంలో దీపావళి పండుగ వచ్చింది. ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లన్నీ ఎండిపోయాయి. అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయి, పండుగ జరుపుకోండి కానీ క్రాకర్స్ కాల్చవద్దని ప్రజల్ని కోరాను. క్రాకర్స్ కాల్చకుండా క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో మెలిగారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

## డిక్లరేషన్ ప్రకటిస్తాం

'నేను ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల్లో యోగా డేనే అత్యంత పెద్దది, గొప్పది. ఆరోగ్యరంగంలో పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈనెల 20న మాక్ ఈవెంట్ నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నాం. విశాఖపట్నం యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేయగలుగుతాయో డిక్లరేషన్ ద్వారా ప్రకటిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

## గిన్నిస్ రికార్డు సాధిస్తాం

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు విశాఖ అనువైన ప్రదేశం. మీరు చేయగలుగుతారని ప్రధాని మోదీ చెప్పగానే విజయవంతంగా చేస్తామని చెప్పా. యోగాను ప్రపంచమంతా జరుపుకునేలా ప్రధాని మోదీ కృషి చేశారు. 21న పౌరులు పాల్గొనేందుకు ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. సుందర నగరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకోవడం మన అదృష్టం. యోగా భవిష్యత్తులో అందరి జీవితంలో భాగంకావాలి. టెక్నాలజీ యుగంలో తీరికలేకుండా గడుపుతున్నాం. అందరిలో ఉండే ఆందోళన, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలకు యోగా పరిష్కారం. రాష్ట్రంలో యోగాంధ్ర థీమ్‌తో నెలపాటు కార్యక్రమం చేపట్టాం. చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా నెల రోజులుగా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. 21న రాష్ట్రవ్యాప్తంగా లక్ష ప్రదేశాల్లో నిర్వహిస్తాం. 2 కోట్లమంది యోగా డేలో పాల్గొంటారు. ఇప్పటికే 2.17 కోట్లమంది పాల్గొంటామని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షలమందికి సర్టిఫికెట్లు ఇస్తాం. గిన్నిస్ రికార్డుకు ప్రయత్నిస్తున్నాం.. తప్పకుండా సాధిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## విద్యార్థి దశనుంచే యోగా అలవాటు చేసుకోవాలి

'9వ తరగతి పైన చదివే ప్రతి విద్యార్థి యోగా అలవాటు చేసుకోవాలి. మహిళలు, పురుషులు అనే వ్యత్యాసం లేకుండా అందరూభాగస్వాములు కావాలి. శిక్షకులు, డాక్టర్లను అందుబాటులో ఉంచుతాం. ప్రతి 100మందికి ఒక మరుగుదొడ్డి ఏర్పాటు చేశాం. యోగా కార్యక్రమానికి వచ్చే వారికి వాహన సదుపాయం కల్పించాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చే అవకాశం ఉంది. 11 నేవీ షిప్పుల్లో యోగాసనాలు ఉంటాయి. ఏదైనా అనివార్య పరిస్థితులు ఏర్పడి ఆర్కే బీచ్‌లో ఆంటంకం కలిగితే ప్రత్యామ్నాయంగా ఆంధ్రా యూనివర్సిటీలో కూడా నిర్వహించేలా ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే 3.5 లక్షల మందికి యోగా మ్యాట్స్ సిద్ధం చేశాం. 5 లక్షల మందికి టీ షర్టులు అందిస్తామని సీఎం ప్రకటించారు.

## వారసత్వ సంపద యోగా

ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యమై ప్రజా ఉద్యమంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సీఎం పిలుపునిచ్చార. 'ఇది ప్రజల కోసం చేసే కార్యక్రమం. యోగా వారసత్వ సంపద. భావితరాలకు అప్పగించే బాధ్యత మనమంతా తీసుకోవాలి. ప్రస్తుతం ఏదైనా ఆరోగ్య సమస్యకు మెడిసిన్ వేసుకుంటున్నాం. తర్వాత దాని ప్రభావం శరీరంలో తప్పకుండా చూపిస్తుంది. యోగాకు కొంత సమయం కేటాయించి చేస్తే ఇంట్లో వారికి, సమాజానికి భారం కాకుండా ఆరోగ్యంగా ఉంటాం. అన్ని వర్గాలు, మతాలు, కులాలు, ప్రాంతాలు కలసి చేయాల్సిన కార్యక్రమం ఇది. దీనిద్వారా మెరుగైన జీవన ప్రమాణం లభిస్తుంది. మా ప్రభుత్వం ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తోంది. 30 రోజుల కార్యక్రమం తర్వాత కూడా యోగా కార్యక్రమాలు కొనసాగించేలా ప్రయత్నిస్తామని చంద్రబాబు ప్రకటించారు.

## కలుషిత ఆలోచనలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు

'బిల్ గేట్స్ ఫౌండేషన్ ఏపీ వైద్య రంగంలో సేవలందించేందుకు ముందుకొచ్చింది. ప్రస్తుతం కుప్పంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాం. 6 నెలల్లో చిత్తూరు, రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా సేవలు నిర్వహిస్తాం. ఏపీని ఆరోగ్యాంధ్రగా మార్చుతా. హెల్తీ, వెల్తీ హ్యాపీ రాష్ట్రంగా మార్చుతాం. కలుషిత ఆలోచన చేస్తే కలుషిత ఫలితాలే వస్తాయి. స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తే స్వచ్ఛమైన ఫలితాలు వస్తాయి. ఇది మీడియా, సోషల్ మీడియా, రాజకీయ నాయకులు, సమాజంలో అన్ని వర్గాలకు వర్తిస్తుంది. కొందరు కలుషిత ఆలోచన చేసి సమాజాన్ని కలుషితం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. అలాంటి వారిని సమాజానికి దూరం పెడితేనే బాగుంటాం. లేదంటే సమస్యల సుడిగుండంలో ఇరుక్కుపోతాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.











# కార్యకర్తలూ.. కాలర్ ఎగరేసి చెప్పండి

- ఏడాదిలో ఎంతో చేశాం.. మరెంతో చేస్తాం
- సాధించిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- ఇకపై కార్యకర్త అలగడు.. పార్టీ ఓడిపోదు
- 8 జిల్లాలతో విశాఖ ఎకనమిక్ కారిడార్
- మరో ముంబైగా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దుదాం
- ఉమ్మడి విశాఖ కార్యకర్తల సమీక్షలో టీడీపీ అధినేత చంద్రబాబు

విశాఖపట్టణం (చైతన్య రథం): ఏడాదిగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను కాలర్ ఎగరేసుకుని చెప్పాలని చంద్రబాబు సూచించారు. విశాఖ పర్యటనకు వచ్చిన చంద్రబాబు.. ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ..'ఏడాదిలో 750 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి. ఏ రాష్ట్రంలోనూ చేయనంత సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం ఏపీలో చేస్తోంది. మా ప్రభుత్వం చేసిన మంచిపనులు ఇవీ అని కాలరు ఎగరేసి చెప్పండి. ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పని చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అని ప్రజల వద్దకు వెళ్లి చెప్పారు. ప్రజలకు కార్యకర్తలు ఇచ్చిన మాటను నిలబెడతా. కార్యకర్తల గౌరవం పెంచేలా పని చేస్తా. వచ్చే జన్మలోనూ టీడీపీ కుటుంబంలోనే పుట్టాలని కోరుకుంటున్నా. కార్యకర్తలది నాదీ రాజకీయ బంధం కాదు. కుటుంబ అనుబంధం. సరిగ్గా ప్రణాళిక చేసుకుంటే టీడీపీని ఎవ్వరూ ఏం చేయలేరు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీకి తక్కువ సమయం కేటాయించినపుడు కార్యకర్తలు అలిగారు. టీడీపీ కార్యకర్తలు అలిగి ఇంట్లో కూర్చుంటారు, కానీ వేరే పార్టీకి ఓటేయరు. కార్యకర్తలు అలిగినపుడు పార్టీ ఓడిపోయింది. ఇకపై కార్యకర్తలు అలిగే పరిస్థితి రానివ్వను. టీడీపీ ఓడిపోయే పరిస్థితి రాదు" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఏడాది పాలన పూర్తైంది.. తొలి అడుగు వేశాం

ఎన్నో సవాళ్లున్నా.. ప్రజలు మెచ్చేలా పాలన అందించామనే విషయాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. "గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని ఒక్క మాటలో చెప్పలేం. విశాఖలో తహసిల్దార్ కార్యాలయం, కలెక్టర్ ఆఫీసు, ప్రభుత్వాస్పత్రి సహా కనిపించిన ప్రతీ ప్రభుత్వ ఆస్తినీ తాకట్టు పెట్టారు. మద్యం ఆదాయాన్ని తాకట్టుపెట్టి అప్పులు తెచ్చారు. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని కూడా వైసీపీ వాడేసింది. రాష్ట్రానికి చికిత్స చేయమని ఎన్డీఏకు ప్రజలు అవకాశం ఇచ్చారు. వైసీపీకి ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టారు. మాట తప్పం మడమ తిప్పం అంటూ చెప్పుకుని తిరిగిన వ్యక్తికి విశాఖ ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. అభివృద్ధి చేసి ఆదాయం సృష్టించి సంక్షేమం చేస్తామనేది కూటమి ప్రభుత్వ నినాదం. పాఠశాలలు తెరిచేలోగా తల్లికి వందనం నిధులు తల్లుల ఖాతాలో వేస్తామని చెప్పి మాట నిలబెట్టుకున్నాం. ఒకేరోజు రూ.10 వేల కోట్లు తల్లుల ఖాతాల్లో కూటమి ప్రభుత్వం వేసిందని కాలరు ఎగరేసి గొప్పగా చెప్పండి. పేదల సేవలో భాగంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందచేస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం ద్వారా ఏడాదికి రూ.34 వేల కోట్లు ఇస్తున్నాం. గతంలో చెత్త ప్రభుత్వం రాష్ట్రంలో చెత్తపై కూడా పన్నేసింది. దాన్ని రద్దుచేశాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు భర్తీ చేసేందుకు తొలిరోజే సంతకం చేశాం. భర్తీ ప్రక్రియ జరుగుతోంది. దీపం-2 ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభమవుతుంది. జూన్ 20న అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల ఆర్థిక సాయాన్ని మూడు విడతలుగా ఇవ్వనున్నాం. రాష్ట్రంలో ప్రజాహిత పాలన ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నాం' అంటూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని టీడీపీ అధినేత వివరించారు.

## బ్రాండ్ విశాఖ... కూటమి ప్రభుత్వ ఆలోచన

విశాఖ అభివృద్ధి బాధ్యత కూటమి ప్రభుత్వానిది. విశాఖ బ్రాండ్‌ను పెంచితే ఆకాశమే హద్దుగా నగరం ఎదుగుతుంది. విశాఖలాంటి సహజ సిద్ధనగరం రాష్ట్రానికే తలమానికం. రాష్ట్రంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వస్తున్న నగరమిది. ముంబయిని మించిన స్థాయిలో విశాఖ అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నాం. భోగాపురం విమానాశ్రయాన్ని త్వరగా నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాం. త్వరలోనే సివిల్ ఏవియేషన్ యూనివర్సిటి విశాఖలోనే ఏర్పాటు కానుంది. మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తుంది. టీసీఎస్, గూగుల్‌లాంటి సంస్థలు వస్తున్నాయి. డేటాహబ్ , డేటా అనలిటిక్స్ కేంద్రాలు రానున్నాయి. సింగపూర్‌నుంచి విశాఖకు సీ కేబుల్ వేయనున్నారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ త్వరలోనే నిర్మితమవుతుంది' అని చంద్రబాబు వెల్లడించారు.

## సెంటిమెంటును కాపాడాం

స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్‌వంటి అంశాల్లో కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ సెంటిమెంటును కాపాడామని చంద్రబాబు కార్యకర్తలకు వివరించారు. 'స్టీల్ ప్లాంటుకు ప్రైవేటీకరణ గండం వచ్చిన ప్రతిసారీ మనమే కాపాడాం. సెంటిమెంటు నిలబెట్టాం. అలాగే రైల్వే జోన్ సమస్యను పరిష్కరించాం. రైల్వే జోన్ కోసం భూమి ఇమ్మని కేంద్రం కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రతి అంశంలోనూ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడింది. అమరావతి రాజధానిగా అభ్యంతరం లేదని చెప్పారు. తర్వాత మూడు ముక్కలు చేసి అమరావతినే కాదు.. రాష్ట్రాన్ని నాశనం చేశారు. ట్రైబల్ యూనివర్సిటీని పూర్తి చేసేందుకు కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. కూటమి అభివృద్ధి ఆలోచనకు.. వైసీపీ విధ్వంస పాలనకు వ్యత్యాసం ఇదే' అని టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు.

## నాటకాల రాయుడు మాటలు మారుస్తున్నాడు

పొదిలిలో రైతుల పరామర్శకంటూ వెళ్లి రౌడీయిజం చేశారు. నాటకాల రాయుడు మళ్లీ డ్రామాలు మొదలు పెట్టారని జగన్ వైఖరిని చంద్రబాబు ఎండగట్టారు. 'పదవిలో ఉండి అధికారంతో రౌడీయిజం చేశారు. ఇప్పుడు రౌడీ షీటర్లను వెంటేసుకుని రౌడీయిజం చేస్తున్నారు. పరామర్శకు వెళ్లి రౌడీయిజం చేస్తాం, రుబాబు చేస్తాం, పోలీసులపై దాడి చేస్తామంటే కుదరదు. తెనాలి వెళ్లి రౌడీలను పలకరించి వస్తారా..? పులివెందుల మార్కు రాజకీయం చేస్తామంటే తోక కట్ చేస్తాం. బాబాయిని చంపి డ్రామాలేశారు. కోడికత్తి డ్రామా చూశాం. ఎన్నికల్లో టైమ్‌లో గులకరాయి డ్రామా ఆడారు. ఇదంతా గతం.. ఇకపై వారి ఆటలు సాగవు. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులతో పోరాటం చేస్తున్నాం. వారి ముసుగు తీస్తాం. ఈ పోరాటంలో ఎలాంటి రాజీ లేదు. అలాగే అవినీతి చేసిన వారినీ వదిలిపెట్టం. జగన్ ప్రభుత్వ హయాంలో చాలామంది అవినీతికి పాల్పడ్డారు. పెద్దఎత్తున భూ అక్రమాలు జరిగాయి. భూ రికార్డులను గందరగోళం చేశారు. వేలాది పిటిషన్లు ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో చేసిన అక్రమాల నిగ్గు తేలుస్తాం. భూఅక్రమాలకు పాల్పడాలంటే వెన్నులో వణుకు పుట్టేలా చేస్తాం' అని చంద్రబాబు హెచ్చరించారు.

## పార్టీ కార్యకర్తలంతా యోగా దినోత్సవంలో పాల్గొనండి

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని చంద్రబాబు సూచించారు. 'జూన్ 21న అంతర్జాతీయ యోగా డే విశాఖలో నిర్వహిస్తున్నాం. మీరంతా యోగా డేలో పాల్గోనాలి. 3.18 లక్షల మందికి ఆర్కే బీచ్‌లో యోగాసనాలు వేసేందుకు మ్యాట్లు వేస్తున్నాం. దీన్ని విజయవంతం చేసేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి. ప్రభుత్వం చేసే ప్రతీ కార్యక్రమంలోనూ కార్యకర్తల భాగస్వామ్యం ఉండాలి. అందుకే యోగా దినోత్సవానికి కార్యకర్తలంతా రావాలని కోరుతున్నా. పొలిటికల్ గవర్నెన్సు అంటున్నాను కాబట్టి ఏ పనిజరిగినా కార్యకర్తల ద్వారానే జరగాలి. కార్యకర్తలను ఆదుకునే బాధ్యత పార్టీ నాయకత్వానిది. త్వరలోనే దీనిపై ఓ ప్రత్యేక కార్యక్రమం చేపడతాం. కార్యకర్తలందరినీ ఆర్థికంగా పైకి తీసుకువచ్చే కార్యక్రమాలను కూడా మొదలు పెడుతున్నాం' అని చంద్రబాబు స్పష్టం చేశారు.






# యోగా దినోత్సవ వేడుకలకు హాజరయ్యే...
# విద్యార్థుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు

- అధికారులకు మంత్రి నారా లోకేష్ సూచన
- విశాఖలో సమీక్షలో పాల్గొన్న మంత్రి

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖలో ఈ నెల 21న కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు హాజరయ్యే విద్యార్థుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న యోగాంధ్ర కార్యక్రమం సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో విశాఖ నోవాటెల్ హొటల్‌లో సోమవారం జరిగిన సమీక్షలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. విశాఖలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానుండటంతో కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. యోగా దినోత్సవ ఏర్పాట్లు, సన్నద్ధతపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి లోకేష్ పలు సూచనలు చేశారు. విద్యార్థుల విషయంలో తగిన జాగ్రతలు తీసుకోవాలని, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక సంరక్షకుడిని నియమించాలని సూచించారు. బస్సుల కండిషన్‌ను ముందుగానే పరీక్షించాలన్నారు. ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# వైసీపీ మేనిఫెస్టో.. కూటమి మేనిఫెస్టో అమలులో ఏది బెస్టో?
# విజయవాడ ప్రెస్ క్లబ్‌లో బహిరంగ చర్చకు సిద్ధమా?

## - వర్థెల్లి మురళికి గురజాల మాల్యాద్రి సవాల్

షరా మామూలుగానే 15.6.2025వ తేదీ ఆదివారం అవినీతి పుత్రిక సాక్షిలో వర్థెల్లి మురళి అబద్ధాలతో మరో భారీ వ్యాసం రాశారు. కూటమి మేనిఫెస్టో అమలుపై ఆయన రాతలు గురివింద సామెతను గుర్తుకు తెస్తున్నాయి. మహిళల శీలహననంపై సాక్షి టీవీ చర్చా కార్యక్రమంలో కేసులకు సంబంధించిన బెయిల్ అంతిమ తీర్పు కాదు. చట్టబద్ధ కోర్టు అంతిమ తీర్పు మిగిలేవున్న సంగతి మరచిపోయి ఆనందంలో తేలుతున్నారు. మహిళల శీలహనన చర్చపై ప్రజా కోర్టులో ఇప్పటికే సభ్య సమాజంలో, మహిళా లోకంలో ఛీత్కారానికి గురైవున్న స్థితిని కప్పిపెట్టుకోలేరు. మేనిఫెస్టో హామీల అమలులో జగన్ మోసం చేశాడా? కూటమి మోసం చేసిందా? విజయవాడ ప్రెస్ క్లబ్‌లో బహిరంగ చర్చకు వర్థెల్లి మురళి రావాలని ఆహ్వానిస్తున్నాను. వర్థెల్లి మురళి ఈ సవాల్‌ను స్వీకరించాలి.

### నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్న సామెత వర్తించేది జగన్ ముఠాకే.

ఐదేళ్ల జగన్ పాలనలో రూ.12 లక్షల కోట్లు ఖర్చు చేశారు. వైసీపీ మేనిఫెస్టో హామీలు 85 శాతం ఎగనామం పెట్టారు. ఖజానా దివాళా తీసివున్నా తొలి ఏడాదే 70 శాతం హామీల్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు చేయలేదని జగన్ ముఠా నిందలు వేయడం చూస్తే నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు అన్న చందంగా లేదా? వైసీపీకి వర్తించే సామెతను వర్థెల్లి మురళి కూటమికి అంటగట్టి అనుచిత రాతలురాశారు. తొలి ఏడాది జగన్ తన హామీల్లో 10శాతం కూడా అమలు చేయలేదు. 70శాతం అమలు చేసిన కూటమిపై నిందలు వేస్తున్నారు.
-ఏటా మెగా డిఎస్సీ జరుపుతానన్న హామీపై జగన్ మాట తప్పి మడమ తిప్పి యువతను మోసంచేశారు. ఒక్క మెగా డిఎస్సీ కూడా జరపనందున..ఉపాధ్యాయ ఉద్యోగాన్ని కోల్పోయిన ఒక్కో యువకుడు కనీసం రూ.20 లక్షలు నష్టపోయాడు. రైతు భరోసాలో ఒక్కో రైతుకు రూ.5వేలు ఎగనామం పెట్టడం వల్ల ఐదేళ్లలో 25వేలు నష్టపోయాడు. పింఛన్లు 250 చొప్పున మాత్రమే ఇవ్వడం వల్ల ఒక్కొక్కరు 18 వేలకు పైగా నష్టపోయారు. అరకొరగా హామీలు అమలుపరచడం వల్ల, కొన్ని హామీలు అసలే ఎగనామం వల్ల ప్రతి లబ్ధిదారుడు జగన్ పాలనలో లక్షల్లో నష్టపోయారు. పైగా అన్న క్యాంటీన్లు, పండగ.. పెళ్లికానుకలు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి, విదేశీ విద్యలాంటి చంద్రన్న ప్రవేశపెట్టిన 100కు పైగా సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారు. ఈ కోణంలో కూటమి హామీలపై జగన్ ముఠా నిందలు చూస్తుంటే.. అమ్మకు అన్నం పెట్టనివాడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానన్న చందంగా లేదా? నవ్విపోదురుగాక.. అన్న సామెతకు అతికినట్టు జగన్ ముఠా విమర్శలు సరిపోవడంలేదా? తమ అవలక్షణాన్ని కూటమికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం కాదా?

- 85శాతం మేనిఫెస్టో హామీలకు ఎగనామం పెట్టిన జగన్ పాలన
- అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి.. నాన్న బుడ్డిలోనుంచి రూ.లక్ష కొట్టేశారు
- డ్రైవర్‌కు రూ.10 వేలు ఇచ్చి.. డీజిల్, పెట్రోల్ ధరలుపెంచి రూ.లక్ష కొట్టేశారు
- మత్స్యకారులకు రూ.10 వేలు ఇచ్చి.. 217 జీవోతో మత్స్యకార వృత్తిని దెబ్బతీశారు
- ఇలా రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేసిన జగన్‌ది మోసకారి సంక్షేమం కాదా?
- అంతేకాక బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లు దారి మళ్లించారు
- 5 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూముల్ని జగన్ ముఠా కబ్జాలు చేశారు
- నవరత్నాల్ని నవ మోసాలు చేసిన పేదల ద్రోహి జగన్
- తొలి ఏడాదే 70శాతం హామీలన్నీ అమలు చేసింది కూటమి ప్రభుత్వం తప్ప మరే ప్రభుత్వం లేదు
- నాడు అమ్మ ఒడికి రూ.13 వేలిస్తే.. నేడు తల్లికి వందనం పథకం కింద రూ.26 వేల నుంచి రూ.52 వేల వరకు ఇచ్చాం
- నాడు తొలి ఏడాది పింఛన్ రూ.250పెంచితే.. నేడు తొలి ఏడాదే రూ.1000 పెంచారు
- నాడు రైతు భరోసా రూ.7,500 ఇస్తే.. నేడు అన్నదాత సుఖీభవ కింద రూ.14,000 ఇస్తున్నాం
- నాడు మత్స్యకార వేట విరామ భృతి రూ.10 వేలు ఇస్తే.. నేడు రూ.20 వేలు ఇచ్చారు
- నాడు అన్న క్యాంటీన్లు రద్దు చేస్తే.. నేడు తిరిగి ప్రారంభించి లక్షలాది పేదల ఆకలి తీర్చారు
- నాడు పెట్టుబడులను పొరుగు రాష్ట్రాలకు తరిమేస్తే.. నేడు తొలి ఏడాదే రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారు
- నాడు మెగా డిఎస్సీపై మాట తప్పి మడమ తిప్పితే.. నేడు తొలి ఏడాదే 16,347 ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారు
- జగన్ పాలనలో ఏడాదికి సరాసరి 1.5 లక్షల పోలీస్ కేసులు ప్రజలపై నమోదు చేశారు
- కూటమి పాలనలో తొలి ఏడాది లక్షలోపు మాఫియా, రౌడీలపై పోలీసు కేసులు నమోదు చేశారు
- సహవాస దోషంతోనే కొమ్మినేని శ్రీనివాస్ జైలుపాలయ్యారు
- పాలిచ్చే గోవును పోగొట్టుకొని.. తన్నే దున్నపోతును తిరిగి ప్రజలు తెచ్చుకోరు
- కొరివితో తిరిగి తలగోక్కొనే అమాయకులు కాదు తెలుగు ప్రజలు
- జగన్ ముఠా పగటి కలలు.. అబద్ధాలు.. బెదిరింపులు మానుకొని ప్రజాస్వామ్యం దారిలోకి మారకపోతే ఇక భవిష్యత్తు లేదు

**'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్న చందంగా వర్థెల్లి మురళి అబద్ధాల కుతంత్రం - 23**

### కొమ్మినేని జైలుపాలు.. అప్రతిష్టపాలు-సావాస దోషంకాదా?

బ్రిలియంట్ ఐఏఎస్ శ్రీలక్ష్మి అప్రతిష్టపాలు కావడం, అనారోగ్యంపాలు కావడం సావాస దోషమే. ఇలాగే అనేకమంది ఐఏఎస్, ఐపీఎస్, పారిశ్రామిక వేత్తలు జైళ్లపాలైంది సావాసదోషమే. జగన్ కుటుంబంతో అంటకాగినవారు ఎందరో తమ ప్రతిష్టను కోల్పోయారు. జైళ్లపాలయ్యారు. చివరకు గాలి జనార్ధనరెడ్డి, రాజగోపాల్ కోర్టు శిక్షలకు గురయ్యారు.

### సాక్షి పత్రిక కాదు... అది అవినీతి విషపుత్రిక

సాక్షి లైసెన్సును కేంద్ర హోంశాఖ ఎందుకు రద్దు చేసింది? అవినీతి విషపుత్రిక కావడమే. కోర్టు స్టే గడువు కూడా తీరిపోయి అక్రమంగా నడుస్తున్నట్టు వార్తలున్నవి. సాక్షివల్లే పత్రికా విలువలు మంటకలిసిపోయాయి. గొడ్డలివేటును గుండెపోటుగా వార్తా ప్రసారాలు చేసింది. వివేకా హత్య నారాసుర రక్తచరిత్ర అంటూ చంద్రబాబు చేతిలో కత్తిపెట్టి పెద్ద ఫొటో సాక్షిలో వేశారు. తమ హత్యా సంస్కృతిని చంద్రబాబుకు అంటగట్టే కుట్రపూరిత రాతలు రాశారు. ఇలా అనేక అబద్ధపు, విద్వేషపూరిత రాతల ద్వారా ప్రతికా విలువలు మంటగలిపారు. పరాకాష్టగా అమరావతిని వేశ్యా రాజధానిగా చర్చలు నడిపారు.

జగన్ పాలనలో రాజమండ్రిలో ఆంధ్రజ్యోతి విలేఖరిని హత్య చేశారు. టీవీ5 యజమాని బీఆర్ నాయుడుపై, ఎడిటర్ మూర్తి, సాంబశివరావ్‌పై కేసులు పెట్టారు. ఏబీఎన్, టీవీ5, ఈటీవీ ప్రసారాల్ని ఫైబర్ నెట్ ద్వారా అడ్డుకున్నారు. అసెంబ్లీ కవరేజ్‌కు రాకుండా నిషేధించారు. పత్రికాస్వేచ్ఛ గురించి జగన్ ముఠా మాట్లాడడమంటే నవ్విపోదురుగాక.. అన్న చందంగా లేదా? కూటమి పాలనలో ప్రజలకు స్వేచ్ఛ ఉంది, మాఫియాలకు, రౌడీలకు లేదు. జగన్ పాలనలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండాపోయింది.

### కొరివితో తిరిగి ఎవరూ తలగోక్కోరు

ఐదేళ్ల జగన్ పాలన విధ్వంసాన్ని ప్రజలు మరువరుగాక మరువరు. ఒక్క ఛాన్స్ నినాదానికి, అబద్ధపు ప్రచారాలకు మోసపోయి తమ ధన, మాన ప్రాణాలకు, ఆస్తులకు ఎలా రక్షణ కోల్పోయారో ప్రజలు మరువరుగాక మరువరు. 2019లో తిరిగి చంద్రబాబు గెలిచివుంటే పోలవరం.. నదుల అనుసంధానం పూర్తై కరవురహిత ఆంధ్రప్రదేశ్ ఏర్పడివుండేదని ప్రజలు గుర్తించారు. 2019లో జరిగిన పొరపాటును 2029లో జరగనివ్వక స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించుకొంటారు. తీరు మార్చుకోకుండా జగన్ పాత దారిలోనే పోతానంటే వైసీపీ భవిష్యత్తు ప్రశ్నార్థకమే!

- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్









## విశాఖ విమానాశ్రయంలో

# మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ విమానాశ్రయంలో సోమవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం లభించింది. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, మంత్రి కొల్లు రవీంద్ర, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికారు. విమానాశ్రయానికి వచ్చిన ప్రజలు, పార్టీ శ్రేణులతో కలిసి మంత్రి లోకేష్ ఫొటోలు దిగారు. ఈ నెల 21న విశాఖలో జరగనున్న ప్రపంచ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించనున్న సమీక్షలో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన మంత్రి నారా లోకేష్ మధ్యాహ్నం నోవాటెల్ హోటల్‌లో జరిగిన సమీక్షకు హాజరయ్యారు. కాగా విశాఖలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు ఇప్పటికే మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 21 రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న యోగాంధ్రలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.























## ఆ వెలుగు కారణం నేనవ్వడం ఆనందం: సీఎం



అమరావతి (చైతన్య రథం): గ్రామీణ మహిళల జీవితాలలో వెలుగులు పంచుతున్న గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ఏర్పాటుకు కారణం తానవ్వడం ఆనందాన్నిస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈమేరకు సోమవారం ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'సరిగ్గా 25 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్ జిల్లా మారుమూల ప్రాంతం ఉట్నూరులో వెలుగు అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాను. గ్రామీణ ప్రాంత మహిళల భాగస్వామ్యంతో గ్రామాల ఆర్థికాభివృద్ధిని సాధించడమే ఆనాటి ప్రాజెక్టు లక్ష్యం. అది కాలక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)గా రూపాంతరం చెందింది. అప్పటినుండి లక్షలాది గ్రామీణ మహిళల జీవితాలలో, వేలాది గ్రామాలలో నిరంతరం అభివృద్ధి వెలుగులు నింపుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనకు సెర్ప్ నిరంతరం కృషి చేస్తోంది. సెర్ప్ కార్యకలాపాలలో భాగస్వాములవుతూ.... నవసమాజ నిర్మాతలై గ్రామీణ పేదరిక నిర్మూలనను ఒక ఉద్యమంలో ముందుకు తీసుకువెళ్తున్న గ్రామీణ మహిళలకు... వారిని ప్రగతి పథంలో నడిపిస్తున్న సెర్ప్ ఉద్యోగులకు అభినందనలు' అని పేర్కొన్నారు.

### సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు...

# సమగ్ర నివేదిక ఇవ్వండి

### - ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ ఆదేశం

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల పర్యటనలకు తరచూవాడే హెలికాప్టర్లో సాంకేతిక సమస్యలు వస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌ను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. సీఎం చంద్రబాబు జిల్లాల పర్యటనల కోసం హెలికాప్టర్ వాడుతుంటారు. అయితే ఈ హెలికాప్టర్ భద్రతపై మాత్రం అధికారులు అంతగా దృష్టి సారించడం లేదన్న విషయం వెలుగులోకి వచ్చింది. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ పర్యటన సందర్భంగా ఈ సంగతి బయటపడింది. ఆదివారం ఏపీకి వచ్చిన గోయల్.. సీఎం జిల్లాల పర్యటనలకు వాడే హెలికాప్టర్‌లోనే తిరుపతి వెళ్లారు. శ్రీవారి దర్శనంఅనంతరం అదేహెలికాప్టర్‌లో గోయల్ కృష్ణపట్నం వెళదామని ముందే ప్లాన్ చేసుకున్నారు. అయితే హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం కారణంగా కృష్ణపట్నం టూర్‌ను రద్దు చేసుకున్న గోయల్ నేరుగా ఢిల్లీ వెళ్లిపోయారు.

సీఎం చంద్రబాబు జిల్లాల టూర్‌లకు వినియోగించే ఈహెలికాప్టర్‌నే ఏపీకివచ్చే వీవీఐపీల పర్యటనకూ వినియోగిస్తున్నారు. అయితే కేంద్ర మంత్రి టూర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఈ సమస్య నేరుగా డీజీపీ దృష్టికి చేరింది. తరచూ ఈ హెలికాప్టర్లో సాంకేతిక



సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో అసలు ఈ హెలికాప్టర్‌ను ఇకపై వినియోగిం చవచ్చా.. లేదా స్పష్టంగా పేర్కొంటూ ఒక నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ ఆదేశాలు జారీ చేశారు.

## ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం

- **అంతర్వేది వద్ద సముద్రంలో ఇద్దరు మత్స్యకారుల మృతి**
- **అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం**

అమరావతి (చైతన్యరథం): జీవనభృతి కోసం సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మృతి చెందిన ఇద్దరు మత్స్యకారుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది వద్ద బోటు నుంచి జారిపడి మృతిచెందిన కృష్ణాజిల్లా నాగాయలంక మండలం గుల్లదామెదర గ్రామానికి చెందిన నాగిడి రాము, సంగమేశ్వర గ్రామానికి చెందిన తమ్ము పోతురాజుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు, మత్స్యశాఖ నుంచి మరో రూ.5 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రకటించారు. మొత్తంగా ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు చొప్పున అందించనున్నారు.

ఈ విషయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మృతుల కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులకు ఎప్పటికి కప్పుడు తగిన సూచనలు, సలహాలు ఇచ్చి ప్రమాదాలు జరగకుండా తీసుకువాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని మత్స్యశాఖ అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# అమ్మకు వందనం.. బిడ్డకు విద్యాధనం!

అమ్మలకు ఆర్థిక దన్నునిచ్చి.. పిల్లల జీవితాల్లో విద్యా వెలుగులు నింపాలన్న చంద్రబాబు ఆశయం మెట్టెక్కింది. ఈనాటి 'అమ్మకి వందనం' ఖాయంగా రేపటి విద్యా వెలుగులకు భద్రత. సంకుచిత ప్రయోజనాలే లక్ష్యంగా గత ప్రభుత్వం రాష్ట్ర విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టింది. జగన్ అసమర్థ ఏలుబడితో రాష్ట్రానికి ఆర్థిక ఆరాచకాన్ని మాత్రమే మిగిల్చిన సమయంలో.. అర్హులైన పిల్లలందరికి 'అమ్మకి వందనం' పథకం అమలు చెయ్యడం చిన్న విషయంగా చూడలేం. తనది మాటల పాలన కాదని, చేతల పాలనేనని ప్రతిసారీ నిరూపించుకుంటూనే ఉన్నారు చంద్రబాబు. పథకం అమలవుతుందా? లేదా? అన్న సందిగ్ధంలో ఉండిపోయిన అధిక శాతం తల్లుల మనసును ఊరిడిస్తూ.. ఇచ్చిన హామీని చంద్రబాబు వెనక్కి తీసుకోరు అంటూ ఆ తల్లులంతా ఇప్పుడు సమాధానపడుతున్నారు. 2024 ఎన్నికలకు ముందు.. ప్రతి ఇంటా ఎంతమంది పిల్లలున్నా.. అందరికీ 'అమ్మకి వందనం' అమలు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం పథకాన్ని అమలు చేసి చూపించారు. 67.27 లక్షలమంది విద్యార్థులకు రూ.10వేల కోట్లు విడుదల చేసి తల్లుల ఖాతాలో రూ.13వేలు, పాఠశాల మెయింటెనెన్స్ కోసం రూ.2వేలు ఖాతాలలో పడుతుంటే –తల్లుల ముఖాల్లో వెలుగులు కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వం 42లక్షల మందికే ఇస్తే వారికంటే ఘనంగా కూటమి ప్రభుత్వం 25 లక్షల మందికి అదనంగా పథకాన్ని అమలు చెయ్యడం అభినందనీయమే. అమ్మఒడి కింద జగన్‌రెడ్డి చేసిన ఖర్చు రూ.5,540 కోట్లయితే.. కూటమి ప్రభుత్వం అందిస్తోన్న విద్యా సంక్షేమం ఖర్చు దాదాపు రూ.9,000 కోట్లు. ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులను కలుపుకుంటే ఇది రూ.10వేల కోట్లకు చేరొచ్చు. తల్లికి వందనం నిధులు వరుసగా ఖాతాలలో పడుతుంటే.. తల్లిదండ్రులు ఆనందంతో తబ్బిబ్బు అవుతున్నారు. ఒక పథకానికి ఇన్ని వేల కోట్లు ఒకేసారి విడుదల చేయడం నిజంగానే సంక్షేమ రాజ్యంలో ఒక చరిత్ర. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ముఖ్యమైన పథకాలన్నింటినీ ఏడాదిలోపే అమలు చేస్తున్నది కూటమి ప్రభుత్వం. అయినా ఇంగితం లేకుండా జగన్ ముఠా ప్రభుత్వంపై విషంగక్కడం.. ఆకాశంపైకి ఉమ్మే సాహసం చేయడమే!

2019 ఎన్నికల్లో ఎంతమంది పిల్లలున్నా అంతమందికీ అమ్మ ఒడి ఇస్తామని బులిపించి.. అధికారంలోకి వచ్చిన జగన్ దగాకు పాల్పడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒకటో తరగతినుంచి ఇంటర్ వరకు చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం ఇస్తామని హామీ ఇవ్వడమే కాదు, అమలు చేసి చూపిస్తోంది.

జగన్ ప్రభుత్వ విధానం వలే విద్యాసంస్థల ఖర్చుల నిధికోసం రూ.2వేలు కేటాయించి విద్యార్థికి రూ.13వేల చొప్పున, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా 13 వేలు అమ్మల ఖాతాలో జమ చెయ్యడంతో ఆయా కుటుంబాలకు భారీగా లబ్ధి చేకూరి ఆనందం వెల్లివిరుస్తోంది. ఒక కుటుంబంలో ఐదుగురు, ఆరుగురున్నా అమ్మకు వందనం డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతున్నాయి. ప్రభుత్వ అంచనా ప్రకారం ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువమంది చదువుకుంటున్న పిల్లలున్న కుటుంబాల సంఖ్య లక్షల్లోనే ఉంది. ఒక్కరు పిల్లలున్న కుటుంబాల సంఖ్య 18,55,760 వుంటే, ఇద్దరు పిల్లలున్న కుటుంబాల సంఖ్య 14,55,322. వీరందరికీ జగన్‌రెడ్డి హయాంకంటే రెట్టింపు డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యాయి. ముగ్గురు పిల్లలున్న అమ్మలు 2,10,684మంది. వీళ్లందరికీ రూ.39 వేల చొప్పున తల్లికి వందనం డబ్బులు అందాయి. 20వేల కుటుంబాల్లో నలుగురు పిల్లలున్నారు. వీరి ఖాతాల్లో రూ.52 వేలు జమయ్యాయి. అతి తక్కువగా ఐదారుగురు పిల్లలున్న తల్లులూ ఉన్నారు. ఏదేమైనా.. జగన్ హయాంతో పోల్చితే రెట్టింపు లబ్ధి కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిందన్నది సత్యం!

తల్లికి వందనం ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుండటంతో కడుపు మండుతోన్న వైసీపీ –పథకంలో కొంత నగదు మంత్రి నారా లోకేశ్ ఖాతాలోకి వెళ్లిందంటూ చేసిన దిక్కు మాలిన ఆరోపణలు ఆ పార్టీ భ్రష్టత్వాన్ని రుజువు చేస్తున్నాయి. గత జగన్ ప్రభుత్వం ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తామని ఆశపెట్టి.. చివరకు ఒకరికేనంటూ చేసిన మోసం ఆ పార్టీ విస్మరించదందగా రాజకీయమే.

జగన్‌రెడ్డి ప్రభుత్వంతో పోలిస్తే ఇప్పుడు 25 లక్షలమంది పిల్లలకు అదనంగా ప్రయోజనం లభిస్తోంది. ఆర్థిక ఇబ్బందులు వెన్నాడుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు సీఎం చంద్రబాబు ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం కింద నగదు జమచేసి నిజాయితీని నిరూపించుకున్నారు. గతంలో ఒక బిడ్డకే అమ్మ ఒడి కింద నగదు వచ్చిందని, ఇప్పుడు ముగ్గురు, నలుగురు వున్నా ఒకేసారి బ్యాంకులో డబ్బు జమకావడంతో తల్లుల ఆనందానికి అవధులు లేవు. పేద కుటుంబాలకు పెద్ద సాయం చేసిన సీఎం చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటామన్నది తల్లులంటోన్న మాట.

జగన్‌రెడ్డి ఎన్నికలముందు వివిధ వర్గాల ప్రజలకు భేషరతు హామీలు, పథకాలు ప్రకటించి అధికారంలోకి వచ్చాక అనేక నిబంధనలు విధించి వీలైనంతమేర లబ్ధిదార్ల సంఖ్యను కుదించి ఖర్చు తగ్గించుకొన్నారు. అమలు చేసిన ప్రతి పథకం అరకొరే తప్ప.. ఏ పథకం ప్రజావసరాలు తీర్చలేదన్నది నిజం. వెండిగిన్నే చూపించి అధికారం చిక్కాక వెలితి గిన్నె చేతికిచ్చారు. సంక్షేమ పథకాలను ఓట్ల కోసం వాడుకొని అవసరం తీరాక కోతలు పెట్టారు. జగన్ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను అట్టహాసంగా ప్రారంభించింది కానీ అమలు చెయ్యడంలో చతికిలపడింది. బడుగు బలహీన వర్గాలకు జగన్ ప్రభుత్వం చేసింది గోరంత, చెప్పుకున్నది కొండంత. నవరత్నాలు మొదలుపెట్టిన దగ్గర్నుంచే ప్రభుత్వానికి పురిటి నొప్పులు మొదలయ్యాయి. వాటిభారం తగ్గించుకోవడానికి కంతలే వెతికారు. అందుకు అమ్మఒడి ఉదాహరణ. పథకానికి ఆంక్షలు విధించి అంటకత్తెర వేశారు. ఇవ్వాల్సింది 82 లక్షల మందికి. ఇచ్చింది 42 లక్షల మందికి. ఇస్తానన్నది రూ.15 వేలు. ఇచ్చింది రూ.13 వేలు. ఆంక్షలు విద్యార్థుల హాజరు 75శాతం ఉండాలి. 300 యూనిట్లుకన్నా తక్కువ విద్యుత్తు వాడాలి. కొత్తరేషన్ కార్డు ఉండాలి. రేషన్ కార్డు బ్యాంకు అకౌంట్‌తో లింక్ ఉండాలి. ఆధార్ కార్డులో కొత్త జిల్లా పేరుండాలి. ఇలా అడ్డమైన ఆంక్షలు విధించి అమ్మఒడి పథకానికి అంటకత్తెర వేశారు. ఏటా 42 లక్షలకు మాత్రమే అమ్మఒడి మంజూరు చేసిన ప్రభుత్వం.. 82 లక్షలమంది లబ్ధి పొందినట్లు ఆ అబద్ధాలనే ప్రచారం చేసుకుంటోంది. అమ్మఒడి కింద ఇవ్వాల్సిన డబ్బులు ఒక ఏడాది నిలిపివేసి రూ.6 వేల కోట్లు మిగుల్చుకున్న సర్కారు జగన్‌ది! కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తోంది. మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఈ నిజాయితీనే ఇప్పుడు వైసీపీ సర్కారు జీర్ణించుకోలేక.. బురదజల్లే ప్రయత్నాలు చేస్తోంది!!

**- నీరుకొండ ప్రసాద్**

# వైసీపీకి మరణశాసనం..తల్లికి వందనం

- సంక్షేమానికి మారుపేరు తెలుగుదేశం
- మైనార్టీలకు 54 శాతం అదనపు లబ్ధి
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

మంగళగిరి (చైతన్యరథం): సంక్షేమానికి మారుపేరు టీడీపీ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. తల్లికి వందనం పథకంలో ప్రతి ఇంట్లో నేడు సంబరాలు చేసుకుంటున్నారు. జగన్‌రెడ్డి ఏ పిల్లవాడిని చదివిస్తావని అంటే.. నేడు చంద్రబాబు ఇంట్లో అందరినీ చదివిం చండి అంటూ తల్లికి వందనం అమలు చేస్తున్నారు. వైసీపీకి మరణశాసనం తల్లికి వందనం పథకం. జగన్‌రెడ్డి ఐదేళ్లలో అమ్మఒడితో రూ.23 వేల కోట్లు ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వం లో ఏడాదిలోనే రూ.10,091 కోట్లు ఖర్చు చేసి తల్లుల కళ్లలో ఆనందం నింపినట్లు తెలిపారు. పాఠశాలలు తెలిచిన మొదటి రోజే తల్లికి వందనం అమలు చేసి చూపించినట్లు చెప్పారు. 80 శాతం పైగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, కిట్స్, పుస్తకాలు అందజేసి మంత్రి నారా లోకేష్ ఒక రికార్డ్ సృష్టించారు. పేదరికం లేని సమాజ



నిర్మాణానికి సీఎం చంద్రబాబు పీ4 అమలు చేస్తున్నారని వివరించారు. జగన్‌రెడ్డి సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టించా డని ధ్వజమెత్తారు. వైసీపీ నాయకుల చౌకబారు విమర్శలను ప్రజలంతా తిప్పికొట్టి ఆ పార్టీని భూస్థాపితం చేయక తప్పదని హెచ్చరించారు. పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలనేది సీఎం చంద్రబాబు సంకల్పం. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి పథకం అమలు చేశారు. ఉమ్మడిగా 12 మంది పిల్లలు ఉన్న ఓ కుటుంబంలో రూ.1,56,000 వేలు జమ చేశారు. దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం కూడా విద్యార్థుల భవిష్యత్ కోసం చేయ ని విధంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారని వివరిం చారు. మైనార్టీల్లో అనేక మంది పిల్లలను చదివించేందుకు ఆర్థి కంగా చాలా ఇబ్బందులు పడేవారు. నేడు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన ధైర్యంతో అందరినీ చదివిస్తామని గర్వంగా బయటకు వచ్చి చెబుతున్నారు. తల్లికి వందనం కింద 54 శాతం మంది మైనార్టీలకు అదనంగా లబ్ధి చేకూరినట్లు వివరించారు. తల్లికి వందనం పథకం కింద వైసీపీ ప్రభుత్వంలో కన్నా కూటమి ప్రభుత్వంలో 54 శాతం మంది మైనార్టీలకు అదనంగా లబ్ధి చేకూరిందని వివరించారు. వైసీపీ పాలనలో కేవ లం 3.12 లక్షల మందికి విద్యార్థులకు మాత్రమే అది ఒక్కరికే రూ.468 కోట్లు మాత్రమే జమ చేశారు. కూటమి ప్రభుత్వంలో 4.81 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.718.95 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. నిజాలు స్పష్టంగా కనిపిస్తున్నా వైసీపీ గుంట నక్కలు మీడియా ముందుకొచ్చి తప్పుడు లెక్కలు చెబుతున్నారు. ఏడాదిలోనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంతో వైసీపీ నేతల్లో వణుకు మొదలైంది. ఇది ప్రజారం జక పాలన అని గుర్తుపెట్టుకోవాలని హితవుపలికారు.

# తల్లికి వందనంతో ఇంటింటా సంబరాలు

- పేద విద్యార్థుల తల్లుల కళ్లలో ఆనందం
- ఏడాదిలోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు
- లోకేష్ ఆధ్వర్యంలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రం
- బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్

మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రతి తల్లికి పూర్తిస్థాయిలో నిజమైన 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేసినట్లు బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పాఠశాలలు తెరిచి న తర్వాత విద్యార్థుల కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపించింది. విద్యాశాఖ మంత్రి లోకేష్ నాయకత్వంలో విద్యారంగంలో తీసుకొ చ్చిన విప్లవాత్మక సంస్కరణలతో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలిచింది. గత జగన్‌రెడ్డి ప్రభుత్వంలో



విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా అవినీతితో నిండి గందరగోళంగా మారిందని ధ్వజమెత్తారు. ఈ పరిస్థితిని సరిచేయడానికి మంత్రి లోకేష్ ధైర్యంగా ముందుకొచ్చి ఏడాదిలోనే అనేక సంస్కరణలు తీసుకొచ్చారని వివరించారు. గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు చదువు మానేశారు.. ఇది వైసీపీ అస్తవ్యస్త విద్యా విధానాలకు నిదర్శనమన్నారు. 88 లక్షల మంది విద్యార్థులు ఉన్నప్పటికీ.. కేవలం 42 లక్షల మందికి మాత్రమే జగన్‌రెడ్డి 'అమ్మఒడి' అందజేసి మోసగించాడు..నేడు కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' అమలు చేసింది. గత ప్రభుత్వం కంటే 25 లక్షల మందికి అదనంగా అమలు చేసి చూపించారు. ప్రతి విద్యార్థికి రూ.13,000 అం దజేసి రూ.2,000 కలెక్టర్ ఖాతాలో జమచేసి పాఠశాల సౌకర్యా లు, విద్యా కమిటీల కోసం ఉపయోగిస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వంలా నిధులను కాజేయడం తమకు అలవాటు లేదన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా, అందరికీ రూ.13,000 చొప్పున 'తల్లికి వందనం' అందిస్తున్నట్లు తెలిపారు. జగన్‌లాగా ఒక బిడ్డను ఎంచుకోమని తల్లులను ఇబ్బంది పెట్టలేదన్నారు. 18.55 లక్షల మంది ఒక బిడ్డ ఉన్న తల్లులు, 14.55 లక్షల మంది ఇద్దరు పిల్లల తల్లులు, 2.10 లక్షల మంది ముగ్గురు పిల్లల తల్లులు, 20,000 మంది నలుగురు పిల్లలు ఉన్న తల్లులకు లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. 66,414 మైనార్టీ, 50,740 ఆర్య వైశ్య, 10,29,424 బీసీ ఏ, 6,75,418 బీసీ బీ, 12,761 బీసీ సీ, 8,62,381 బీసీ డీ, 16,998 బ్రాహ్మణ, 48,606 ఈబీసీ, 90,876 కమ్మ, 4,52,221 కాపు, 13,654 క్షత్రియ, 1,70, 937 రెడ్డి, 11,75,918 ఎస్సీ, 4,26,330 ఎస్టీ విద్యార్థులు పథకం కింద ఇప్పటికే లబ్ధి పొందారన్నారు. వైసీపీ ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేసి ఫేక్ కంపెనీలకు ధారాదత్తం చేసే ప్రయత్నాలను మేము అడ్డుకుని కూటమి ప్రభుత్వం వేల కోట్ల నిధులను ఆదా చేసి విద్యావ్యవస్థను ముందుకు తీసుకెళ్లినట్లు వివరించారు. గత ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా రూ.3,400 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లింది. ఈ బకాయిలను మేము తీరుస్తున్నాం. లోకేష్ విద్యార్థుల బ్యాగ్ బరువు ను తగ్గించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ప్రైమరీ విద్యార్థులకు 52 టెక్స్ట్‌బుక్‌ల నుంచి 32కి, సెకండరీ విద్యార్థులకు 58 నుంచి 46కు తగ్గించారు. అన్ని యాప్‌లను తొలగించి ఏకీకృత యాప్‌ను ప్రవేశపెట్టారు..దీనికి ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. విద్యా ర్థులు రేపటి ధృవతారలుగా రాణించాలని లోకేష్ ఆకాంక్ష. విద్యా ర్థులు బాగుంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందని ఆయన సంకల్ప మని పేర్కొన్నారు.

# వైసీపీ నేతల భూకబ్జాలు

- న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు
- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదులు
- అర్జీలు స్వీకరించిన రావి, వద్రాణం హరిబాబు



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. భూ సమస్యలతో పాటు వివిధ సమస్యలపై అర్జీదారులు తరలివచ్చా రు. వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుంటూరు డీసీఎంఎస్ చైర్మన్ వద్రాణం హరిబాబు అర్జీలు స్వీకరించారు. సమస్యలపై సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

వైసీపీకి చెందిన ప్రతాప్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, దేవరాజ్‌లు తమ స్థలాన్ని ఆక్రమించి అందులోకి వెళ్లకుండా ఇబ్బంది పెడు తున్నారని తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కాలూరు గ్రామా నికి చెందిన ఎం.వెంకటమ్మ ఫిర్యాదు చేసింది.

తన తండ్రి పేరుపై ఉన్న ఇంటి స్థలాన్ని అరుంధతీ వాడకు చెందిన వైసీపీ వాళ్లు ఆక్రమించుకుని కంచె వేశారని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం కమ్మకొత్తూరు గ్రామానికి చెందిన ఎ.భాస్కర్‌నాయుడు ఫిర్యాదు చేశారు. తమ స్థలాన్ని కబ్జా నుంచి విడిపించాలని విజ్ఞప్తి చేశారు.

తమ అనుభవంలో ఉన్న భూమిని వైసీపీకి చెందిన ఈదల వెంకటరమణ కబ్జా చేసి తమను ఇబ్బంది పెడుతున్నాడని సత్య సాయి జిల్లా కదిరి మండలం సైదాపురం గ్రామానికి చెందిన డి.సిద్దప్ప ఫిర్యాదు చేశాడు. అధికారులు విచారించి తమకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకున్నాడు.

స్థల వివాదమై కేసు కోర్టులో ఉండగా తమ స్థలంలో అక్ర మంగా నిర్మాణాలు చేపడుతున్నారని పల్నాడు జిల్లా నరసరావు పేట మండలం యలమంద గ్రామానికి చెందిన పోలా వెంకటే శ్వర్లు ఫిర్యాదు చేశారు. కోర్టు తీర్పు వచ్చే వరకు తమ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకోవాలని అభ్యర్థిం చారు

నెల్లూరు జిల్లా జలదంకి మండలం గట్టుపల్లె చెంతళపా లెం గ్రామానికి చెందిన సదాశివరావు సమస్యను వివరిస్తూ నాగాయలంక గ్రామానికి చెందిన తలశీల వెంకట నరసింహా రావు, తనకు మధ్య ఆర్థిక లావాదేవీలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే ఆ ఆర్థిక లావాదేవీలకు, తన కుటుంబ ఆస్తులకు ఎటు వంటి సంబంధం లేదని.. అయినా నరసింహారావు తన తోట లోకి అక్రమంగా ప్రవేశించి పంటను కోసుకెళ్లాడని తెలిపారు. దీనిపై పోలీసుస్టేషన్‌లో కేసు పెట్టడం జరిగిందని.. రాజకీయ జోక్యం లేకుండా న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.



తమ స్థలంలోకి బిజ్జాల ప్రణీత్, బిజ్జాల సుబ్రహ్మణ్యం, బిజ్జాల కిషోర్ అనే వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి నిర్మాణాలు చేపట్టింది కాక తమపైనే దాడి చేశారని ప్రకాశం జిల్లా కంభం మండలం కాగితాలగూడెం గ్రామానికి చెందిన మిచ్చనగట్ల వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ స్థలాన్ని ఆక్రమణ నుంచి విడిపించాలని విజ్ఞప్తి చేశారు.

తనకు పిత్రార్జితంగా వచ్చిన భూమిని కొంత ఆక్రమించు కున్నారని గుంటూరు జిల్లా యడ్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన టూబాటి సుబ్బారావు ఫిర్యాదు చేశాడు. సర్వే చేసి తన భూమి తనకు ఉండేలా చూడాలని కోరాడు.

## అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం..

# విశాఖలో నిర్వహించడం మనకు గర్వకారణం



- **జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో యోగా డే, హాజరుకానున్న ప్రధాని మోదీ**
- **ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు**
- **సమన్వయంతో పనిచేసి విజయవంతం చేద్దామని మంత్రి అచ్చెన్న పిలుపు**

విశాఖపట్నం (చైతన్యరథం): ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం మన రాష్ట్రంలోని విశాఖ నగరంలో జరగటం చాలా గర్వకారణంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం యోగా దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను విశాఖలో సీఎం చంద్రబాబుతో కలసి మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు. విశాఖలోని నోవాటెల్ హోటల్‌లో ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు, కూటమి పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు నిర్వహించిన కీలక సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. అనంతరం అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమ నిర్వహణను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, దానిలో భాగంగా అధికారులకు, తమకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొననుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, విశాఖ ఆర్కే బీచ్ వేదికగా జరగనున్న ఈ యోగా దినోత్సవ కార్యక్రమానికి ఐదు లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు 607 సచివాలయాల సిబ్బంది హాజరవుతున్నారని, వారిని అధికారులు సమన్వయం చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే వారితో ముందుగా మాక్ యోగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారని తెలిపారు. ప్రధానమంత్రితో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రికార్డుస్థాయిలో విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రధాని మోదీ హాజరయ్యే కార్యక్రమంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించినట్టు మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

## ప్రపంచ చరిత్రలో నిలిచేలా విశాఖలో యోగా డే

**- తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ**



గాజువాక (చైతన్యరథం): విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొంటున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని తణుకు శాసనసభ్యుడు, గాజువాక నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. పాత గాజువాక తెదేపా కార్యాలయంలో సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపుతో కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు. దేశ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, అందుకు యోగా సాధన ఎంతైనా అవసరమని అనేక సందర్భాల్లో మోదీ పేర్కొన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. నిరంతర యోగ సాధన ఆయుష్షును పెంచుతుందన్నారు. 21న జరిగే కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, బొండా జగన్, బొడ్డు నరసింహ పాత్రుడు, రాజాన రామారావు, విల్లా రామ్మోహన్ కుమార్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఐదేళ్ల పాలనలో

# నాపై 25 అక్రమ కేసులు

- **మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**
- **విజయవాడ ప్రత్యేక కోర్టుకు హాజరైన మంత్రి**



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో తనపై అనేక అక్రమ కేసులు నమోదు చేశారని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఒక కేసుకు సంబంధించి విజయవాడ ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు సోమవారం మంత్రి రామానాయుడు హాజరయ్యారు. కేసు విచారణను ఈ నెల 23వ తేదీకి వాయిదా వేశారు. 2019 ఆగస్టులో వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన ఆశ వర్కర్లకు న్యాయపరంగా అండగా నిలిచిన రామానాయుడుతో పాటు పలువురు టీడీపీ శ్రేణులపై నాడు అక్రమ కేసులు నమోదైన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఈ కేసులో గత ఐదేళ్లుగా విజయవాడ ప్రత్యేక కోర్టుకు ఆయన హాజరవుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, రెడ్‌బుక్ గురించి వైసీపీ నాయకులు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. తొలిసారి 2014లో, రెండోసారి 2019లో ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో ఎన్నికల కమిషన్‌కు నాపై ఒక్క ఎఫ్ఐఆర్, కేసు కూడా లేవని ఎన్నికల అఫిడివిట్ దాఖలు చేశానన్నారు. మూడోసారి 2024లో మాత్రం నాపై 25 కేసులు నమోదైనట్లుగా అఫిడవిట్ దాఖలు చేయాల్సి వచ్చిందన్నారు. 2019 నుంచి 2024 వరకు జగన్ ఐదేళ్ల పాలన కక్షలు, కేసులు, వేధింపులతో సాగిందనడానికి తనపై నమోదైన 25 అక్రమ కేసులే నిదర్శనం అన్నారు. సత్యమేవ జయతే సిద్ధాంతాన్ని నమ్ముకుని పనిచేస్తున్న పార్టీ మాదని, చివరకు సత్యమే గెలుస్తుందని మంత్రి రామానాయుడు చెప్పారు.

# జర్మనీలోని హెూంబర్గ్‌లో ఘనంగా కూటమి ప్రభుత్వ ఏడాది వేడుకలు

### పెద్దఎత్తున హాజరైన మహిళలు, యువత

హెూంబర్గ్(జర్మనీ): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఆంధ్రప్రదేశ్ విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు వేసిందని శ్రీనివాస్ వడ్డాది అన్నారు. జర్మనీలోని హెూంబర్గ్ పట్టణంలో ఎన్‌ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏడాది వేడుకలు ఘనంగా జరిగాయి. హాంబర్గ్ తెలుగు కమ్యూనిటీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ వడ్డాది ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ వేడుకలకు శశిధర్ ఏమిరెడ్డి, డా.శివ శంకర్ లింగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల అప్రమత్తంగా వ్యవహరించి విధ్వంసకారులకు తగిన గుణపాఠం చెప్పారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు శ్రీకారం చుట్టింది. రూ. 9.5 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల



మందిగి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారన్నారు.

శశిధర్ ఏమిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయన్నారు. ఏడాదిలోనే బాబు సూపర్ సిక్స్ హామీలను దాదాపుగా నెరవేర్చారన్నారు. ఎన్టీపీసీ, ఆర్సెల్లార్ మిట్టల్, రిలయన్స్ సీబీజీ, బీపీసీఎల్, టీసీఎస్, ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడల ద్వారా రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుందన్నారు. డాక్టర్ శివశంకర్ లింగం మాట్లాడుతూ... దేశం గర్వించేలా అమరావతి ప్రజారాజధానిని కూటమి ప్రభుత్వం వేగంగా నిర్మిస్తోందన్నారు. ఏడాది పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హాంబర్గ్ టీడీపీ నేతలు, విక్రమ్ తల్లపనేని, దినేష్ పాకలపాటి, కిషోర్ దాసుగారి, అఖిల్ ప్రసన్న దున్న, శ్రీకాంత్ గోళ్ళ, భరత్ శీలంనేని, ఉజ్వల్ మారెడ్డి, హాంబర్గ్ తెలుగు కమ్యూనిటీ సభ్యులు అంకారావు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడుల్లో చదివే పేదింటి పిల్లలకు స్కాలర్‌షిప్



కేంద్ర ప్రభుత్వం యేటా ఆర్ధికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ అందిస్తున్న సంగతి తెలిసిందే. 2025-26 విద్యా సంవత్సరానికి కూడా ఈ పథకాన్ని అమలు చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 8వ తరగతి తర్వాత విద్యార్థుల డ్రాప్‌ఔట్ కాకుండా నివారించి, వారిని చదువుకునేందుకు ప్రోత్సహించడం, ప్రాథమిక విద్యను కొనసాగించడమే లక్ష్యంగా కేంద్ర సర్కార్ ఈ పథకాన్ని అమలు చేస్తుంది. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ విధానంలో ఆగస్టు 31, 2025వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో, స్థానిక సంస్థల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరం 8వ తరగతి చదువుతూ ఉన్న విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.3.50 లక్షలకు మించకుండా ఉండాలి. 7వ తరగతిలో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఎస్సీ/ ఎస్టీ విద్యార్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుంది. ఈ పథకానికి ఎంపికైన లక్ష మంది విద్యార్థులకు నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి మొత్తం రూ.12000 స్కాలర్‌షిప్‌గా అందిస్తారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ పూర్తిచేసే వరకు ఉపకారవేతనం లభిస్తుంది. అయితే కేంద్రీయ విద్యాలయాలు, నవోదయలు, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ వర్తించదు. విద్యార్థుల వయసు 13 నుంచి 15 సంవత్సరాల వయస్సులో కలిగిన 8వ తరగతి విద్యార్థులు అందరూ ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థుల ఎంపికకు రాష్ట్రస్థాయిలో రెండు పేపర్ల రాత పరీక్షలు నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ ద్వారా నేరుగా ఆన్‌లైన్‌లో ఆగస్టు 8, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్షల్లో ప్రతిభకనబరచిన విద్యార్థుల బ్యాంకు ఖాతాలో ఏడాదికి రూ.12 వేలు చొప్పున డైరెక్ట్‌గా స్కాలర్‌షిప్ జమ చేస్తారు. ఈ స్కాలర్‌షిప్ అత్యధికంగా 4 సంవత్సరాల పాటు అంటే తొమ్మిదో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ప్రభుత్వం అందిస్తుంది.

# బోటులో నుంచి జారిపడి ఇద్దరు మత్స్యకారుల మృతి

అంతర్వేది (చైతన్యరథం): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంతర్వేదిలోని సాగర సంగమం వద్ద బోటులో నుంచి జారిపడి ఇద్దరు మృతి చెందారు. కృష్ణా జిల్లా నాగాయలంక నుంచి చేపల వేటకు మత్స్యకారులు ఇక్కడికి వచ్చారు. వారు అంతర్వేది తీరానికి చేరుకుంటున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మత్స్యకారుల కుంటుంబాలకు అండగా ఉంటామని బాధిత కుటంబాలను ఆదుకుంటామని రూ.10 లక్షల పరిహారాన్ని అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు.

# పారదర్శకంగా తల్లికి వందనం అముల

**●విద్యార్థుల తల్లుల కళ్లల్లో సంతోషాన్ని చూడలేక వైసీపీ దుష్ప్రచారం**

**●ఆరోపణలు చేస్తున్న వారికి దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి**


**●యువనేత నారా లోకేష్‌పై బురద జల్లాలని చూస్తే తాట తీస్తాం**

**మాజీ మంత్రి పీతల సుజాత హెచ్చరిక**



జంగారెడ్డిగూడెం : (చైతన్యరథం): సూపర్ సిక్స్ లో ఒకటైన తల్లికి వందనం పథకాన్ని ఈ మంచి ప్రభుత్వం అమలు చేసింది. ఏడాది సుపరిపాలనలోనే సూపర్ సిక్స్ అమలు, వేగంగా రాష్ట్రాభివృద్ధి జరగడం చూసి ఓర్వలేని వైసీపీ ప్రభుత్వంపై విషం చిమ్ముతుందని ధ్వజమెత్తారు మాజీ మంత్రి పీతల సుజాత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ పోతున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసింది. ఏడాదిలోనే సూపర్ సిక్స్ అమలు చేయటం మరియు రాష్ట్రం వేగంగా అభివృద్ధి జరగడం చూసి ఓర్వలేక వైసీపీ దుష్ప్రచారం చేస్తుంది. పారదర్శకంగా విద్యార్థుల తల్లులకు రూ.15 వేలు నారా లోకేష్ గారు ఇస్తున్నందుకు బులుగు ముఠా అసత్య ఆరోపణలు చేస్తుంది. నారా లోకేష్ అకౌంట్లో రూ.2 వేలు పడుతున్నాయంటూ దుష్ప్రచారానికి తెర లేపారు. జగన్ సీఎంగా ఉన్నపుడు 13 వేలు వేసాడు, మిగతా 2 వేలు జగన్ అకౌంట్ లో వేసుకున్నాడా? జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి పథకం ద్వారా ఎంత మంది ఉంటే అంతమందికి వారి అకౌంట్లో డబ్బులు వేస్తానని మోసం చేసి చివరికి ఒకరికి మాత్రమే ఇస్తాను అని చెప్పి మాట తప్పాడు. కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా మేలు చేసింది. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి ఓర్వలేని జగన్ మోహన్ రెడ్డి బెంగళూరు ప్యాలస్ కు పారిపోయాడు. రాష్ట్రం శ్రేయస్సు గురించి వైసీపీ నాయకులకు మాట్లాడే అర్హత కూడా లేదు. పారదర్శకంగా ప్రభుత్వం పనిచేస్తుంది. ఈ రోజు తల్లుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం. డొక్కా సీతమ్మ పథకం ద్వారా సన్న బియ్యంతో విద్యార్థులకి కమ్మని, నాణ్యమైన భోజనం పెడుతున్నామంటే కారణం నారా లోకేశ్. నారా లోకేష్ గురించి తప్పుగా వాగినా ప్రచారం చేసిన తాట తీస్తాం. ఎంతటివాడైనా ఊరుకునే ప్రసక్తే లేదు. రూ.2 వేలు నారా లోకేష్ జోబులో పడ్డాయని అంటున్న వైసీపీ నేతలకు దమ్ముంటే నిరూపించాలి. లేదంటే చట్ట రీత్యా చర్యలు ఎదుర్కొంటారు. ఆరోపణలు చేస్తున్న వారికి దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి" అని సవాల్ చేశారు.

# సంస్థాగత ఎన్నికల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి



సామర్లకోట (చైతన్యరథం): ప్రభుత్వ పటిష్టత, నిబద్ధత గల పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ ఆదేసానుసారం పనిచేసేవారికే పదవులు దక్కాలి. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల ముందుకు తీసుకు వెళ్ళాలని నేతలు స్పష్టం చేశారు. సోమవారం పెద్దాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సామర్లకోట బడుగు శ్రీకాంత్, పెద్దాపురం రాజా సూరిబాబు అధ్యక్షతన జరిగిన పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల నుంచి అభిప్రాయాలు సేకరించి పార్టీ అధిష్టానానికి నివేదిక తయారు చేసి తీర్మానాలు చేసి పంపించారు. సంస్థాగత ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులుగా చిట్టూరి శ్రీనివాసరావు, వాడ్రేవు వీరబాబు, బోళ్ళ వెంకటరమణ, టీడీపీ వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో వైద్యానికి సాయం

**●92 మందికి సీఎంఆర్ఎఫ్ సాయంగా 68 లక్షల చెక్కులను అందించిన మంత్రి రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెద్ద ఎత్తున సాయం అందిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలో పేద వర్గాలకు వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిగా 92 మందికి రూ.68 లక్షల చెక్కులను కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... నాడు జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశాడన్నారు. పేదలకు వైద్య సాయం అందించలేక మానవత్వాన్ని మరిచిన వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. నేడు చంద్రబాబు అధికారంలోకి రాగానే మానవత్వంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించారన్నారు. కూటమి ప్రభుత్వం 11 నెలల పాలనలో 50 వేల 235 మందికి సుమారు 349 కోట్లు వైద్య సాయం అందించినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో ఆసుపత్రుల యాజమాన్యాలకు వైద్య సేవలు కింద చెల్లించాల్సిన నిధులను సైతం ఎగ్గొట్టగా ప్రభుత్వమే చెల్లించిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర విధ్వంసమే కాకుండా ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి చిల్లు కుండ ఇచ్చి వెళ్ళిపోయాడన్నారు. లిక్కర్, ఇసుక, గనులు, విలువైన భూముల ద్వారా లక్షల కోట్లను సొంత జేబులోకి వేసుకున్నాడన్నారు. గత పాలనలో మిగిలిన వనరులను దోచుకోవడానికి మళ్లీ అధికారంలోకి రావాలనే కోరిక తప్ప చేసిన తప్పులకు పశ్చాత్తాపం లేని జగన్‌ను ప్రజలు ఎప్పటికీ క్షమించరని మంత్రి రామానాయుడు తెలిపారు.

# పనులు శరవేగంగా పూర్తి చేయాలి

**●13వ డివిజన్‌లో డ్రైనేజీ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజలు ఇబ్బందిపడకుండా అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. స్థానిక 13వ డివిజన్‌లో సుమారు రూ.27 లక్షలతో జరుగుతున్న డ్రైనేజీ పనులను స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. డ్రైనేజీ పొడవు, దాని పనులకు వినియోగిస్తున్న సామాగ్రి నాణ్యతలను ఆయన పరిశీలించారు. అనంతరం మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్‌లో రోడ్డు సక్రమంగా లేనందని స్థానిక వ్యాపారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన 13వ డివిజన్‌లో ఉత్తరం వైపు నుంచి 14వ డివిజన్ పడమట వైపు వరకూ ఉన్న రోడ్లను పరిశీలించి, ఉభయ గోదావరి జిల్లాలకు ముఖ్యమైన ఈ బట్టల ఈ మార్కెట్‌కు నిత్యం వేలాది మంది వస్తుంటారని, అందువల్ల సాధ్యమైనంత త్వరగా మార్కెట్‌లో రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే నగరంలోని 42 డివిజన్లలో ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాటన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. నగరంలో సుమారు రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇదంతా కేవలం తాము అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలో మాత్రమే చేయగలిగామన్నారు. గత ఐదేళ్లు అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం కానీ, స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు కానీ అభివృద్ధిని కొన్ని ప్రాంతాలకు మత్రమే పరిమితం చేశారన్నారు. రానున్న పుష్కరాలకు నగరం ఒక సుందర నగరంగా మారబోతోందని, అందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

# బురద గుంతో దిగి... ఇద్దరు బాలికలు మృతి

కురుపాం (చైతన్యరథం): చేపలు పట్టేందుకు గుంతలోకి దిగి ఇద్దరు బాలికలు మృతి చెందిన దుర్ఘటన పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. కురుపాం మండలం ఉరిడి పంచాయతీ బొడ్డమానుగూడ గ్రామ సమీపంలో ఇటుకలు తయారీ కోసం తవ్విన ఓ భారీ గుంత ఉంది. చేపలు పట్టడం కోసం మండంగి జెస్సిక(8), బిడ్డిక సునంద (10) అందులోకి దిగారు. గుంతలోని బురదలో చిక్కుకొని ఊపిరాడక ఇద్దరూ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఇరువురు కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని బోరున విలిపించారు.

చైతన్యరథం

## రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి విఘ్నాలు రాకుండా రక్షించాలి

- విజయవాడ లేబర్ కాలనీ మైదానంలో దూండీ గణేష్ విగ్రహ శంఖుస్థాపన
- ముఖ్యఅతిథులుగా హాజరైన సినీ నటుడు సుమన్, ఎంపి కేశినేని శివనాథ్ తనయుడు కేశినేని వెంకట్





విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన అమరావతి రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి ఎలాంటి విఘ్నాలు రాకుండా ఆ విఘ్నాధిపతి కాపాడాలని, రాష్ట్ర ప్రజలందరిపై ఆ మహా గణపతి ఆశీస్సులు వుండాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు కేశినేని వెంకట్ కోరుకున్నారు. దూండి గణేష సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు సోమవారం జరిగిన శంఖుస్థాపన మహెూత్సవానికి కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వీరికి దూండీ గణేష సేవాసమితి వ్యవస్థాపన అధ్యక్షుడు దూండీ రాకేష్‌తో పాటు కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం 72 అడుగల మహామట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్ పూజా కార్యక్రమాలు నిర్వహించిన కొబ్బరికాయులు కొట్టి శంకుస్థాపన చేయటంతోపాటు షెడ్డు నిర్మాణానికి కర్ర పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా... అనంతరం సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ ఖైరతాబాద్ వినాయక విగ్రహాన్ని మించిన ఎత్తులో మట్టితో వినాయక విగ్రహాం తయారు చేయటం చాలా గొప్ప విషయమన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మట్టితో మహా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తున్నందుకు దూండి గణేష సేవాసమితికి అభినందనలు తెలిపారు.

కేశినేని వెంకట్ మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ లేని విధంగా 72 అడుగల మహామట్టి గణపతి విగ్రహం రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేయటం ప్రజలందరి అదృష్టమన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సినీ నటుడు సుమన్‌తో కలిసి పాల్గొనటం చాలా సంతోషంగా వుందన్నారు. వినాయకచవితికి అందరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలందరూ ఎంతో సంతోషంగా వున్నారని తెలిపారు.

ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, దూండి గణేష సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దూండీ రాకేష్ మాట్లాడుతూ... గతంలో 63 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, గత నాలుగేళ్లుగా 72 అడుగుల మహామట్టి గణపతి విగ్రహాన్నిఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం త్వరగా పూర్తిగా ఆ అభివృద్దిను ప్రజలందరూ అందుకోవాలనే ఆకాంక్షతో 72 అడుగుల మహామట్టి గణపతి విగ్రహానికి భూమి పూజ శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా వుందన్నారు.అతిధులుగా విచ్చేసిన కేశినేని వెంకట్, సినీనటుడు సుమన్‌కి కృతజ్ఞతలు తెలిపారు. మహామట్టి గణపతి పోస్టర్ లాంచ్ కార్యక్రమం త్వరలోనే వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దూండి గణేష సేవాసమితి కమిటీ సభ్యులు గడ్డం రవి, పేర్ల రవి, ముక్తేశ్వరరావు, డి.సుబ్బారావు, చైతన్య, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సత్యనారాయణ, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, డివిజన్ అధ్యక్షులు శివశర్మ, పేరం సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు రేగళ్ల లక్ష్మణరావు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్‌లోని ప్రతి పథకాన్ని అమలు చేస్తాం

- ప్రభుత్వం చేసే మంచిని ప్రక్కతోవ పట్టించేందుకు ప్రతిపక్షం పనిచేస్తోంది
- ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశాం.. తల్లుల ముఖాల్లో సంతోషాన్ని నింపాం
- ఈ పథకంపై అసత్య ఆరోపణలు చేస్తే.. మంత్రి లోకేష్ ఛాలెంజ్ విసిరారు.. ప్రతిపక్షం తోక ముడిచింది
- మీడియా సమావేశంలో టీడీపీ ఫ్లోర్ లీడర్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



నరసరావుపేట (చైతన్యరథం): ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌లోని ప్రతి పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని. టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమాన్ని ప్రక్కతోవ పట్టించేందుకు ప్రతిపక్షం పనిచేస్తూ.. తమ అక్కసుని వెళ్లగక్కుతుందని, దీన్ని ప్రజలు కూడా గమనిస్తున్నారని, ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా తిప్పికొట్టడానికి పాలక పక్షం సిద్ధంగా ఉందని ఎంపీ స్పష్టం చేశారు. నరసరావుపేటలోని, కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన మీడియాలో ఎంపీ మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం పారదర్శకంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిందని, కుటుంబంలో అర్హులైన ప్రతి పిల్లవానికి రూ. 13,000 చొప్పున అందించామని తెలిపారు. మరో 2000 రూపాయలు.. స్కూల్ మెయిన్ టెన్స్ కోసం తీసుకొని వాటిని విద్యార్థులపైనే ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకంపై ప్రతిపక్షం విషం చిమ్ముతూ.. చేసిన ఆరోపణలకు మంత్రి నారా లోకేష్ చేసిన చాలెంజ్‌ను నిరూపించుకోలేక తోకముడిచారని విమర్శించారు. తల్లికి వందనం పథకం అమలుతో రాష్ట్రంలోని తల్లులందరు సంతోషంగా ఉన్నారని, అలాగే అన్నదాత సుఖీభవ పథకం నిధులు కూడా సమయానికి ఇచ్చేస్తామని తెలిపారు. పొగాకు విషయంలో అమ్మకం జరగలేదంటూ అలజడలు సృష్టించారని.. కేవలం అవినీతి ఆరోపణలు చేయడం గందరగోళ వాతావరణం సృష్టించడమే ప్రతిపక్షాల ఏజెండాగా మారిపోయిందని విమర్శించారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసారని, ప్రజలకు మేలు చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది

- సెర్ప్ ఆధ్వర్యంలో తెనాలి మండలం కొలకలూరులో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం
- కోటి రూపాయాలు విలువ చేసే ఎకరం పొలం ప్రభుత్వానికి విరాళంగా అందించిన పొన్నెకంటి పోతురాజు ట్రస్ట్
- దాతలను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి నాదెండ్ల మనోహర్



తెనాలి (చైతన్యరథం): కొలకలూరు గ్రామ పంచాయతీని రాష్ట్రంలో రోల్ మోడల్ పంచాయతీగా అభివృద్ధి చేద్దామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో సెర్ఫ్ ఆధ్వర్యంలో చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు కోసం పొన్నెకంటి పోతురాజు ట్రస్ట్, పొన్నెకంటి సువర్చల శశికిరణ్ ప్రభుత్వానికి ఎకరం పొలం ప్రభుత్వానికి దానంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. సోమవారం తెనాలిలోని మంత్రి నాదెండ్ల మనోహర్ క్యాంప్ కార్యాలయంలో పొన్నెకంటి సువర్చల శశికిరణ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి కొలకలూరులోని కోటి రూపాయలు విలువ గల తన ఎకరం పొలాన్ని ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... తండ్రి పోతురాజు స్ఫూర్తితో వారి కుమార్తె ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం తన భూమిని దానంగా ఇవ్వడం చాలా గొప్ప విషయం అన్నారు. తన వద్దనున్న అర ఎకరం స్థలము సరిపోక పోవటంతో మరొక అర ఎకరం స్థలం కొనుగోలు చేసి.. మొత్తం ఎకరం పొలం సుమారు కోటి రూపాయలు విలువ గల ఆస్తిని సెర్ఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయదలచిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు దానంగా ఇవ్వడం కూటమి ప్రభుత్వంపై ప్రజలకు పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని, ఇక్కడ యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణ, తయారు చేసిన ఉత్పత్తులకు ఎగుమతులు అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సమాజంలో అందరికి ఉపయోగపడే విధంగా సేవారంగంలో ఎక్కువగా పని చేయాలన్నారు. అందులో భాగంగా ఈ ప్రాజెక్టును ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్థల దాతలను అభినందించారు.

స్థలదాత పొన్నెకంటి సువర్చల శశికిరణ్ మాట్లాడుతూ "ఫలితం ఆశించకుండా పదిమందికి ఉపయోగపడేలా గ్రమాన్ని అభివృద్ధి చేయడానికి మంత్రి నాదెండ్ల మనోహర్ మీద నమ్మకంతో ప్రాజెక్ట్ కోసం ఎకరం పొలాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే.. మరిన్ని ప్రాజెక్టులు రావాలని దాతలు ముందుకు రావాలన్నారు. నిరంతరం అభివృద్ధి మంత్రాన్ని పటించే మంత్రి నాదెండ్లతోనే తెనాలి అభివృద్ధి సాధ్యమన్నారు.

## కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ కైవసం... టీడీపీకి దక్కిన చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు

మైలవరం (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాలో మరో మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను తెలుగుదేశం పార్టీ దక్కించుకుంది. చైర్మన్‌గా టీడీపీకి చెందిన చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్‌గా చుట్టుకుదురు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్‌పర్సన్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థి కరిమికొండ శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు. అయితే కొండపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితంపై తీవ్ర ఉత్కంఠం నెలకొంది. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ దగ్గరుండి మరీ అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. హైకోర్టు ఆదేశాల మేరకు సీల్డ్ కవర్లో తీర్పు ఫలితం అధికారుల వద్దకు వచ్చింది. ఈ క్రమంలో భారీ బందోబస్తు మధ్య సీల్డ్ కవర్‌ను తెరిచి.. ఫలితాలను ప్రకటించారు అధికారులు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను టీడీపీ దక్కించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మరికాసేపట్లో కొండపల్లి మున్సిపల్ చైర్మన్‌గా చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్ పర్సన్‌లుగా కరిమికొండ శ్రీలక్ష్మి, చుట్టుకుదురు శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొండపల్లి మున్సిపాలిటీకి మొత్తం 29 వార్డులు ఉన్నాయి. ఇందులో 14 టీడీపీ, 14 వైసీపీ సరి సమానంగా కైవసం చేసుకున్నాయి. అలాగే ఒక ఇండిపెండెంట్ గెలుపొందారు. ఈ క్రమంలో ఇండిపెండెంట్ అభ్యర్థి టీడీపీకి మద్దతు ఇవ్వడం తెలుగుదేశం పార్టీ సీట్లు 15కు చేరాయి. దీంతో కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ సొంతమైంది. మరోవైపు 14 మంది వైసీపీ కౌన్సిలర్లకు గాను కేవలం 8 మంది సభ్యులు మాత్రమే హాజరవగా.. మిగిలిన వారు గైర్హాజరయ్యారు.

జోగి.. నోరు అదుపులో పెట్టుకో: వసంత కృష్ణప్రసాద్

కొండపల్లి మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి జోగి రమేష్‌కు వార్నింగ్ ఇచ్చారు. నోరు అదుపులో పెట్టుకో జోగి అంటూ హెచ్చరించారు. జగన్ సీఎం అని, జోగి ఇంకా మంత్రి అని భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైవస్ చైర్మన్స్ తమ వారే అని జోగి వాగుతున్నారని మండిపడ్డారు. ఏనుగులు వెలుతుంటే కుక్కలు మొరుగుతున్నాయని... వాటికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. టీడీపీకి సంపూర్ణ మెజార్టీ ఉందన్నారు. 'సీఎం చంద్రబాబు ఇంటిని ముట్టడించే దమ్ము ధైర్యం ఉంటే రండి మేము తలుచుకంటే జోగి ఇల్లు భూస్థాపితం చేస్తాం' అని హెచ్చరించారు. ఐదేళ్లు జగన్ మూడు రాజధానులు అని నాటకం ఆడారని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మండిపడ్డారు.



# వైసీపీ ఆరోపణలు అర్ధరహితం

- మండిపడ్డ కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ఏడాది పాలనపై ఎంపీ నాగరాజు సోమవారం తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం, అరాచక పాలనతో విసుగు చెందిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లతో అధికారం కట్టబెట్టారన్నారు. ఎన్నికల్లో భారీ విజయాన్ని అందుకున్న కూటమి ప్రభుత్వం తొలి ఏడాది రెట్టింపు సంక్షేమం, రెట్టింపు పథకాలతో పాలన సాగిస్తుందన్నారు. సీ.ఎం చంద్రబాబు ఓవైపు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మరో వైపు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ప్రజలు జగన్ పార్టీని తిరస్కరించినా వారిలో మార్పు రావడం లేదని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందాలన్న దుర్బుద్దితో వైసీపీ వారు ప్రభుత్వంపై బురదచల్లుతూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇక తల్లికి వందనం పథకంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు అర్ధరాహితమన్నారు. గత ప్రభుత్వం ఇంట్లో అందరికి అమ్మఒడి ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇవ్వడంతో పాటు ఆ డబ్బుల్లో కోత విధించలేదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశామని, గతంలో మాదిరిగానే పాఠశాలల నిర్వహణకు రూ.రెండు వేలు కేటాయిస్తే నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా జగన్‌తో పాటు ఆయన పార్టీ నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు మానుకొని, చేస్తున్న అభివృద్ధిని ప్రోత్సహించాలని.. లేదా ఇప్పుడు వచ్చిన 11 సీట్లు కూడా వచ్చే ఎన్నికల్లో రావని హెచ్చరించారు.

# తల్లికి వందనం అమలు.. కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

- కూటమి ప్రభుత్వంపై వైసీపీ దుష్ప్రచారం... మండిపడ్డ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు అందించి వారి విద్యాభ్యాసానికి బాటలు వేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నేడు రాష్ట్రంలో విద్యార్థుల తల్లిదండ్రుల కళ్ళల్లో సంతోషం నింపిన మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. లక్షలాది మందికి మంచి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలు సరికాదని అన్నారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి కింద 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇచ్చిందన్నారు. అలాగే గత ప్రభుత్వం రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తే.. మా ప్రభుత్వం రూ. 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని, వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారని, మరి మిగతా రూ.2 వేలు వైసీపీ నాయకుల జేబుల్లోకి పోయాయా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కుటుంబంలో ఒక్కరికే ఈ పథకాన్ని అమలు చేశారని, కానీ నేడు ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ వర్తింపజేస్తున్నారన్నారు. లబ్ధి పొందిన వారిలో బీసీలు 29.82 లక్షల మంది, ఎస్సీ విద్యార్థులు 11.76 లక్షల మంది, ఎస్టీ విద్యార్థులు 4.26 లక్షల మంది, మైనారిటీ విద్యార్థులు 66500 మంది, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు 8.4 లక్షల మంది ఉన్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ లబ్ది చేకూరుస్తోందని చెప్పారు. ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి/సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేచి చూసేవారని, కానీ నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అలాగే ఒకటవ తరగతి లోను, ఇంటర్ ఫస్టియర్‌లోను చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం అమలు చేస్తారని చెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఇప్పటికే దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందజేస్తున్నామని, 204 అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపుతున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకవైపు అభివృద్ధికి, మరో వైపు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు.

# నెరవేరబోతున్న మంత్రి నారాయణ మహాసంకల్పం

- నెల్లూరు వీఆర్‌ఐ స్కూల్లో ఆధునీకరణ పనులను పరిశీలించిన మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి
- ఈ నెల 23న వీఆర్ హైస్కూల్ పునః ప్రారంభం... ఒక్క రోజులోనే వెయ్యి మందికి అడ్మిషన్లు
- 85% వీఆర్ హైస్కూల్లో ఆధునీకరణ పనులు పూర్తి



నెల్లూరు (చైతన్యరథం): నిరుపేద విద్యార్థులకు అధునాతన సాంకేతికతో డిజిటల్ విద్యను అందించాలన్న మంత్రి పొంగూరు నారాయణ మహా సంకల్పం మేరకు నిర్మిస్తున్న వీఆర్ హై స్కూల్ ఆధునీకరణ పనులు 85% మేర పూర్తయినట్లు మంత్రి కుమార్తె షరణి తెలిపారు. నెల్లూరు విఆర్ హైస్కూల్లో జరుగుతున్న డిజిటల్ ఎక్విప్‌మెంట్‌ను మంత్రి నారాయణ కుమార్తె షరణి సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. తరగతి గదుల్లో ఏర్పాటు చేయాల్సిన ఫర్నిచర్, పెయింట్స్‌పై ఆమె పలు సూచనలు చేశారు. విఆర్ హైస్కూల్‌కి నియమించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో షరణి మాట్లాడారు. గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న స్పోర్ట్స్, ప్లే ఎక్విప్‌మెంట్‌లను ఆమె పరిశీలించారు. తమ పిల్లల కోసం విశేషంగా కృషి చేస్తున్న షరణికి అడ్మిషన్ల కోసం వచ్చిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పొంగూరు షరణి మాట్లాడుతూ... వీఆర్ స్కూల్ ఆధునికరణ బాధ్యత తీసుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఆధునికరణ పనులు చివరిదశకు వచ్చాయని తెలిపారు. పేదలైనా పిల్లలకు మంచి చదువు అందించాలని తల్లిదండ్రులు ఆశపడతారని, కానీ ఆర్థిక పరిస్థితుల వల్ల వారు రాజీపడుతారన్నారు. అటువంటి వారి పిల్లల కోసమే మా నాన్న గారు వీఆర్ హైస్కూల్ ను ఆధునీకరిస్తున్నారని తెలిపారు. అంతర్జాతీయ విద్యా ప్రాణాలతో వీఆర్ హై స్కూల్ సిద్ధం అవుతోందన్నారు. జూన్ 23 న స్కూల్ ప్రారంభం జరుగుతుందని తెలియజేశారు. కేవలం ఒక్క రోజులోనే అడ్మిషన్స్ క్లోజ్ అయ్యాయన్నారు. ఇప్పటికీ కొంతమంది పేరెంట్స్ అడ్మిషన్స్ కోసం వస్తున్నారని తెలిపారు. రూమ్స్ కెపాసిటీ మేరకే అడ్మిషన్స్ జరిగాయని చెప్పి పంపుతున్నామన్నారు. డిజిటల్ విద్యే లక్ష్యంగా క్లాస్ రూమ్స్ సిద్ధం అవుతున్నాయని చెప్పారు. చదువులపై పిల్లలకు ఏకాగ్రత కుదిరేలా క్లాస్ రూమ్స్‌ని తీర్చి దిద్దుతున్నామని స్పష్టం చేశారు. నర్సరీ నుంచి 9 వ తరగతి వరకూ తొలి ఏడాది అడ్మిషన్స్ జరిగాయన్నారు. భవిష్యత్తులో ఇంటర్ వరకూ ఇక్కడే చదివే అవకాశం కల్పించబోతున్నామని తెలిపారు.

# పేదల బియ్యాన్ని అక్రమ రవాణా చేసిన నానీ... నువ్వా మాట్లాడేది?

తాడిపత్రి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైసీపీ నేతలకు భయమేస్తోందని మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వైసీపీ నేతలు నోరు పారేసుకుంటున్నా.. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే చంద్రబాబు మౌనంగా ఉంటున్నారని తెలిపారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "మంత్రి నారా లోకేశ్ గతంలో యువగళం పాదయాత్ర చేస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేసి, వైసీపీ నేతలు మైకులు లాక్కున్నారు. వైసీపీ నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పుణ్యాత్ములు. చంద్రబాబు సీఎం అయ్యాక.. వారిపై ప్రతీకార చర్యలు ఉంటే మీ పరిస్థితి ఏంటి? దేవినేని అవినాశ్.. నువ్వు గాలి వస్తే పోయేలా ఉన్నావ్.. నువ్వు కూడా మాట్లాడతావా? నా భార్యపై 10 కేసులు, నా కోడలిపై 2 కేసులు, నా కొడుకుపై ఎన్నో కేసులు ఉన్నాయి. పేర్ని నానీ.. నీ భార్యను ఎవరూ తిట్టలేదు. నా భార్యను ఏం తిట్టారో నాకు తెలుసు. ఆ బాధ నాకూ ఉంది. గెస్ట్ హౌస్లో నువ్వేం చేస్తున్నావో నాకు తెలుసు. కోర్టు స్టేలు ఉన్నాయి.. తాడిపత్రికి వస్తాం అంటున్నారు. మేం కోర్టు నుంచి స్టేలు తెచ్చుకున్నప్పుడు ఏమైంది? ఆ రోజు మీకు తెలియదా.. మేం వస్తే పరిస్థితి ఏంటి? గత 5 ఏళ్లు పోలీసులు, జైళ్లను చూశాం. నిత్యం హౌస్ అరెస్టులే. మేధావులకు చెబుతున్నా. అన్ని ఆధారాలతో నేను రెడీ.. మీరు సిద్ధమా? ఇదే నా సవాల్. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జైలు బాగా చూసుకోండని బెదిరిస్తున్నారు. మిమ్మల్ని ఇప్పుడే కొడితే ఎవరేం చేస్తారో చూస్తాం. లా అండ్ ఆర్డర్‌ను చేతుల్లోకి తీసుకోకూడదని చంద్రబాబు చెప్పడం వల్లే ఆగాం... పేర్ని నానీ పేదల బియ్యాన్ని అక్రమంగా సరిహద్దులు దాటించావు. నువ్వా మాట్లాడేది". అని ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు.

# నా రథసారథి కరుణాకర్ మరణం దిగ్భ్రాంతికి గురి చేసింది

నెల్లూరు (చైతన్యరథం): "నా డ్రైవర్ కరుణాకర్ ఇక లేరనే విషయం తెలియగానే చాలా దిగ్భ్రాంతికి గురయ్యాను. కరుణాకర్ నేను తొలిసారి టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 1992లో నా కారుకు డ్రైవర్ గా విధుల్లో చేరాడు. అప్పటి నుంచి మా కుటుంబంలో సభ్యుడిగా మారిపోయాడు. మూడు దశాబ్దాలకు పైగా నాకు రథసారధిగా వ్యవహరించాడు. క్రమశిక్షణగా ఉండటంతో పాటు సురక్షితమైన డ్రైవింగ్ కు మారుపేరుగా నిలిచాడు. కొన్నాళ్లుగా అనారోగ్య కారణాలతో డ్రైవింగ్ కు దూరంగా ఉన్నప్పటికీ నా వద్దే విధుల్లో ఉన్నాడు. ఈ క్రమంలో తీవ్ర గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయాడని తెలియగానే చాలా ఆవేదనకు గురయ్యాను. కరుణాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను." అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.



# బుచ్చి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

- ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- త్వరలోనే విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



బుచ్చిరెడ్డిపాలెం (చైతన్యరథం): పంచాయతీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం బుచ్చిపంచాయతీలోని 20వ వార్డు రామచంద్రాపురంలో ఆమె పర్యటించారు. అలాగే రూ.10 లక్షలతో నిర్మించ తలపెట్టిన డ్రైనేజీ ఆమె శంకుస్థాపన చేశారు. ముందుగా 20 వార్డుకు చేరుకున్న ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం డ్రైనేజీకి శంకుస్థాపన చేసి 20 వార్డులో వసతులపై పరిశీలించారు. స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 20 వార్డు రామచంద్రాపురంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. 10 లక్షల నిధులతో డ్రైనేజీ ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రజల కనీస అవసరాలను అనుగుణంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. స్థానికంగా స్మశానానికి ప్రహరీ లేని విషయాన్ని స్థానికులు తమ దృష్టికి తెచ్చారని, త్వరలోనే ప్రహరీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

# 80 లక్షలతో వడ్డేర్ల సామాజిక వర్గానికి కమ్యూనిటీ భవనం మంజూరు

●ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తాం

●జీన్స్ ప్యాక్టరీ ఏర్పాటుకు కంపెనీ ముందుకు వచ్చింది

●ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): వడ్డెర సామాజిక వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వంలో ఓడి చెరువు మండలంలో వడ్డెర సామాజికవర్గానికి 80 లక్షలతో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు హిందూపురం ఎంపీ పార్థసారథి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. కోడి చెరువు మండలంలోని సున్నంపల్లి పంచాయతీలోని సర్వేనెంబర్ 785/1లో ఉన్న మొత్తం 2.55 ఎకరాల భూమిలో గల ఒక ఎకరా విస్తీర్ణంలో వడ్డెర కమ్యూనిటీ భవనాన్ని నిర్మించడానికి సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎంపీ పార్థసారథి స్థల పరిశీలన చేశారు. ఇవే కాకుండా మండలంలోని ఎం కొత్తపల్లి, ఓడి చెరువు పొలాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను వారు పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా ఎంపీ పార్థసారథి, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ... వడ్డెర సమాజం వర్గాన్ని ఆర్థికంగా చేతులు ఇచ్చే విధంగా ఒక కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి ఆ సామాజిక వర్గాన్ని అన్ని విధాలుగా ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. ఆ సామాజికవర్గంలో ఒక కమిటీ వేసి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఆ సామాజిక వర్గంలో చదువుకొనే విద్యార్థులను అత్యంత ప్రతిభా వంతులను గుర్తించి వారిని ఆదుకొనే విధంగా ఒక కమిటీ వేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తాం**

ఓడి చెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూములపై స్థానిక రెవిన్యూ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... మండలంలోని ఎంకొత్తపల్లి ఓడి చెరువు, వెంకటాపురం, సున్నంపల్లి, అల్లాపల్లి గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని వివరాలు వెల్లడించారు. ఎం.కొత్తపల్లిలో సర్వేనెంబర్ 216లో 1.85సెంట్లు, సర్వేనెంబర్ 219లో 1.39సెంట్లు,, ఇనగలూరు పంచాయతీలో సర్వేనెంబర్ 380లో 4.55 ఎకరాలు, సర్వే నెంబర్ 360లో 3.06 ఎకరాలు, వెంకటాపురం పంచాయతీలో సర్వే నెంబర్.11లో 3.60 ఎకరాలు, ఓడి చెరువు పంచాయతీలో సర్వే నెంబర్ 50లో మరియు 388/1లో 1.14 ఎకరాల గ్రామ కంఠం భూమి, అల్లాపల్లి పంచాయతీలో సర్వేనెంబర్ 830లో 2.23 ఎకరాలు భూమి ప్రభుత్వ భూమి ఉందని వెల్లడించారు. ఈ ప్రభుత్వ భూముల్లో ప్రభుత్వ భవనాలు ఆర్ అండ్ బి బంగ్లా లేదా ఫైర్ ఆఫీస్, ఇతర ప్రభుత్వ భవనాలు నిర్మాణం కోసం ఉపయోగిస్తామన్నారు అంతేకాకుండా ప్రజా ఉపయోగకరమైన వాటికి సంబంధించిన వాటికి ఈ భూములు ఉపయోగిస్తామని తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఓడి చెరువు పంచాయతీలోని ఆతోటపల్లి వద్ద గత ప్రభుత్వంలో 14 ఎకరాల్లో మంజూరైన జగనన్న కాలనీలో కేవలం 35 మంది మాత్రమే ప్రభుత్వ ఇల్లు నిర్మించుకున్నారని మిగిలినవన్నీ ఖాళీగా ఉన్నాయని వాటిని రద్దుచేసి కొత్తగా మూడు సెంట్లతో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలతో పాటు ఇల్లు మంజూరు చేస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.

# వైఎస్ భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలి



పుట్టపర్తి (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో సోమవారం సత్యమ్మ సర్కిల్ వద్ద సత్యసాయి జిల్లా తెలుగుదేశంపార్టీ మహిళ నాయకురాళ్లు పెద్ద ఎత్తున సాక్షి ఛానల్ యాజమాన్యం వైఎస్ భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలని, మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకునే బాధ్యత వారి యజమాన్యంపై వై.ఎస్ భారతిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, ప్రధాన కార్యదర్శి పాల్యం రామసుబ్బమ్మ, హిందూపురం పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ హేమలతా బాయ్, కార్యదర్శి మాధవి, పుట్టపర్తి మహిళల అధ్యక్షురాలు లావణ్య, కదిరి మహిళా అధ్యక్షురాలు గంగ రత్నమ్మ, రమణమ్మ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుశీల. వీరితో పాటు పాల్గొన్న సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, సత్యసాయి జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పోతులయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, గంగాధర్ నాయుడు పాల్గొన్నారు.

# భారతీయ మహిళలకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు

●విద్యతోనే మహిళా వికాసం... దేశం కోసం ప్రతి మహిళా ఝాన్సీలక్ష్మి బాయ్ కావాలి

●భారత మహిళా సైనికుల త్యాగం వల్లే ఆపరేషన్ సింధూర్ విజయవంతం

●నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల (చైతన్యరథం): ప్రపంచంలోనే భారతీయ మహిళలకు ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉందని, ఇటీవల బ్రెజిల్ దేశంలో జరిగిన 11వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో తాను ప్రత్యక్షంగా పాల్గొని చూశానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం నంద్యాల ఎస్‌బిఐ కాలనీలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ, పీజీ బాలికల హాస్టల్ ఆవరణలో 9వ ఆంధ్ర ఎన్సిసి గర్ల్స్ బెటాలియన్ కర్నూల వారి ఆధ్వర్యంలో జరుగుతున్న కంబైన్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు (సీఏటీసీ-4) జూన్ 8 నుంచి 17 పదిరోజుల క్యాంపు నిర్వహణలో క్లోజింగ్ సెర్మనీ (ముగింపు కార్యక్రమం) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ... ప్రపంచంలోని ఏ దేశంలో లేని విధంగా భారతదేశంలోని మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, దీంతో మహిళా సాధికారత సాధ్యం అవుతుందన్నారు. దేశం కోసం ఎంతమంది మహిళలు త్యాగం చేశారని, ఇంకా చేస్తూనే ఉన్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థిని ముందుకు సాగాలని, దేశం కోసం ప్రతి మహిళా ఝాన్సీ లక్ష్మిభాయ్ కావాలని ఎంపీ శబరి పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కూడా బాలికల చదువులు మధ్యలో ఆపవద్దని, విద్యతోనే మహిళా వికాసం సాధ్యమౌతుందన్నారు. మహిళలు తమ కాళ్ళపై నిలబడేందుకు భారత ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని ఎంపీ శబరి వివరించారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయి ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంలో భారత మహిళా సైనికుల త్యాగం మరువలేనిదన్నారు. ఎన్‌సిసి విద్యార్థునులు ఎంతో ధైర్యవంతులని, భారత సైన్యంలో చేరి దేశసేవ చేయాలని ఎంపీ శబరి పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో శ్రీరామకృష్ణ విద్యాసంస్థలు విద్య అందించడం, ఆ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి.రామకృష్ణా రెడ్డి విద్యార్థుల బాగుకోసం చేస్తున్న సేవలు గొప్పవని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కొనియాడారు. టీడీపీ రాష్ట్ర యువనేత ఎన్.ఎం.డి ఫిరోజ్ మాట్లాడుతూ... నిజమైన మహిళా సాధికారత అంటే మన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిదర్శనం అని, నంద్యాల కీర్తి ప్రతిష్ట ప్రపంచ వేదికలలో వినిపిస్తున్నారని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడులు మన ఎంపీ బైరెడ్డి శబరికి ఇస్తున్న ప్రాధాన్యత, ప్రోత్సాహమేనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ కళాశాలల నుంచి వచ్చిన సుమారు 600 మంది ఎన్‌సిసి క్యాడేట్స్ దేశ భక్తి పాటలు, నాటికలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు హైలేట్‌గా నిలిచాయి.

# మడకశిర అభివృద్ధే ధ్యేయంగా కలిసి కట్టుగా పనిచేయాలి

●నియోజకవర్గ ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే రాజు సూచన



మడకశిర (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని పార్టీ నాయకులకు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు సూచించారు. మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎమ్మెల్యే నియోజకవర్గ ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మడకశిర నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలంటే నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. పార్టీలో ఎలాంటి అంతర్గ విబేధాలున్నా వాటిని తక్షణమే నా దృష్టికి తీసుకురావాలి. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై ప్రతి నాయకుడు, కార్యకర్త దృష్టి సారించాలి. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు అవ్వాలి. ప్రజలకు అవసరమైన ఏ పని ఉన్నా దానిని తక్షణమే నా దృష్టికి తీసుకొస్తే, చర్చించి దానిని ముందుకు తీసుకెళ్లి ప్రజలకు సేవలందించడానికి ఉపకరిస్తుంది. కూటమి పాలనలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు. పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలి. పార్టీలో కష్టపడేవారికి పార్టీ తగిన గుర్తింపునిస్తోంది. పార్టీ అధిష్ఠానం మడకశిర అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని ఎం.ఎస్.రాజు పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

# తల్లికి వందనం అమలు చేసి చూపించిన నాయకుడు నారా లోకేష్

● పథకం గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ




అనంతపురం (చైతన్యరథం): తల్లికి వందనం అమలు చేసి చూపించిన నాయకుడు నారా లోకేష్ అని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం పథకం కింద రూ.15వేలు ఇస్తుంటే... వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని అన్నారు. రూ.2వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేయడం వాళ్ళ దిగజారడమేనని మండిపడ్డారు. వైసీపీ నేతలకు దమ్ముంటే రుజువు చేయండని లోకేష్ సవాల్‌కి ఇంత వరకు ఆధారాలు లేవన్నారు. కనీసం తల్లికి, చెల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్‌రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. సోమవారం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ... సూపర్ 6 హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఇస్తామన్న హామీని నేడు సిఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అమలు చేసి చూపించారు. దీంతో వైసీపీ నేతలకు మైండ్ బ్లాక్ అయ్యే పరిస్థితికి వచ్చారు. విద్యార్థులకు రూ.13 వేలే ఇచ్చారు.. మిగిలిన రూ.2 వేలు లోకేష్ జేబులోకి పోయాయి అని మళ్ళీ డ్రామాలాడుతున్నారు. నారా లోకేష్ 24 గంటలు సమయం ఇచ్చినా ఏ ఒక్క వైసీపీ నాయకుడు ఆధారం చూపించలేకపోయారు. ఇలా తల్లికి వందనం పతకంపై కూడా బులుగు బ్యాచ్ కుట్రలు చేస్తూ విద్యార్థులకు మరింత ద్రోహం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌బాబు నిలబెట్టుకున్నారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం వర్తింపు అవ్వాలని నారా లోకేష్ కృషి చేస్తుంటే బులుగు ముఠా విష ప్రచారం చేస్తోందన్నారు. ఒక బిడ్డ ఉన్నా... నలుగురు ఉన్నా... అందరికీ తల్లికి వందనం ఇస్తున్నాం. తల్లులు మోసం చేసింది జగన్ రెడ్డి కాదా? రాష్ట్రంలో ప్రజలు ఓటుతో చెప్పు దెబ్బ కొట్టినా బుద్ధి రాలేదు, ఇక సైకో ప్రయత్నాలు మానుకోవాలని ఎంపీ హెచ్చరించారు.

# దేశంలో జనగణన ప్రారంభం

**- గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ**



న్యూఢిల్లీ: దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపడుతున్న జన గణనకు సంబంధించిన కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కింపు ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైనట్లయ్యింది. మొత్తంగా రెండు దశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది. మంచు ఎక్కువగా ఉండే కేంద్రపాలిత ప్రాంతాలు జమ్మూకశ్మీర్, లడాఖ్ సహా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి వరకు జన గణనను నమోదు చేస్తారు. ఇవి కాకుండా దేశవ్యాప్తంగా మిగతా ప్రాంతాలన్నింటిలో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కను పూర్తి చేస్తారని హెూంమంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్లో వెల్లడించింది. ఇది మొత్తంగా 16వ, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన.

ఈసారి జన గణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హెూంశాఖ వెల్లడించింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది.

సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ క్రమంలోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొన్ని రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాబా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

## మంటల్లో విమానం..

# నడుచుకుంటూ బయటకు వచ్చిన మృత్యుంజయుడు



అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ఒకే ఒక్కడు.. భారత సంతతికి చెందిన బ్రిటీష్ పౌరుడు విశ్వాస్ కుమార్ రమేష్ మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. కూలిన విమాన శిథిలాల నుంచి నడుచుకుంటూ వచ్చి ఆ తర్వాత స్పృహతప్పిన రమేష్ ప్రాణాల నుంచి బయటపడ్డారు. తాజాగా ఆయనకు సంబంధించిన మరో వీడియో వైరల్ అవుతోంది. ప్రమాద స్థలి నుంచి ఆయన నడుచుకుంటూ వస్తున్న దృశ్యం ఈ వీడియోలో కనిపిస్తోంది.

విమానం నివాస సముదాయాల మధ్య బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలగానే స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో తెలుపు రంగు టీషర్ట్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకుని ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి రోడ్డుపైకి రావడం గమనించారు. ఆయనను చూసి తొలుత వారు షాక్ అయ్యారు. ఆ తర్వాత శరీరంపై గాయాలు చూసి వెంటనే అక్కడి నుంచి ఆసుపత్రికి తరలించారు. తరువాత ఆ వ్యక్తి.. ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేష్ అని తెలిసింది. ఘటనాస్థలం నుంచి ఆయన బయటకు వస్తుండగా వెనుక విమానం కాలిపోయిన దృశ్యాలు ఈ వీడియోలో కన్పించగా.. ప్రమాదం కారణంగా అక్కడ భారీ ఎత్తున పొగ అలుముకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

దీనికి ముందు, రమేష్ రక్తంతో తడిసిన చొక్కాతో శిథిలాల నుంచి బయటకు వస్తున్న వీడియో సైతం బయటకు వచ్చింది. ప్రమాదానికి గురైన విమానంలోని 11-ఏ సీటులో ఆయన కుర్చోవడం, విమానంలో మంటలు చెలరేగడంతో సీటు విరిగి కిందపడటంతో మంటలు తనను అంటుకోలేదని రమేష్ తెలిపారు. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నట్లు.. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ బయటకు వచ్చానని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పరామర్శించిన క్షతగాత్రుల్లో రమేష్ కూడా ఉన్నారు. ఈ ప్రమాదంలో విమానంలో 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కరే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక, విమానం మెడికల్ కాలేజీ భవనంపై కూలడంతో అందులోని 33 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే.

## సౌదీ విమానం టైర్‌లో మంటలు

**- లక్నో విమానాశ్రయంలో హజ్ యాత్రికులకు తప్పిన ప్రమాదం**



లక్నో: హజ్ యాత్రికులతో ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో విమానాశ్రయానికి చేరుకున్న సౌదీ అరేబియా విమానానికి త్రుటిలో ప్రమాదం తప్పిన విషయం వెలుగులోకి వచ్చింది. 250 మంది హజ్ యాత్రికులతో జెద్దా నుంచి బయల్దేరిన సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం ఆదివారం ఉదయం లక్నోలోని అమౌసి విమానాశ్రయంలో దిగింది. ఆ తర్వాత.. టాక్సీ మార్గంలో వెళు తుండగా విమానం ఎడమ టైర్ నుంచి నిప్పురవ్వలు, దట్టమైన పొగలు వచ్చినట్లు విమానాశ్రయం అధికారులు సోమవారం వెల్లడించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సౌదీ అరేబియా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ఎస్‌వీ 3112 శనివారం రాత్రి 11:30 గంటలకు సౌదీలోని జెద్దా విమానాశ్రయం నుంచి 250 మంది హజ్ యాత్రికులతో బయలుదేరింది. ఆదివారం ఉదయం 6:30 గంటలకు లక్నోలోని అమౌసి విమానాశ్రయానికి చేరుకుంది. రన్వేపై దిగిన తర్వాత, విమానం టాక్సీవే పైకి వస్తుండగా దాని ఎడమ చక్రం నుంచి మంటలు, పొగ రావడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌కు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక బృందాలు దాదాపు 20 నిమిషాలు శ్రమించి మంటలను ఆర్పారు. అనంతరం ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించినట్లు అధికారులు పేర్కొన్నారు. సాంకేతికలోపం కారణంగా విమానం రన్ వేపై ల్యాండ్ అవుతున్న సమయంలో ఎడమ చక్రం పనిచేయకపోవడంతో మంటలు వచ్చాయని తెలిపారు.

## హాంకాంగ్ - ఢిల్లీ విమానంలో సాంకేతిక లోపం



ఢిల్లీ: దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియాలో వరుస ఘటనలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ సంస్థకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదానికి గురైన ఘటన మరవకముందే.. మరో విమానంలో సాంకేతికలోపం ప్రయాణికులను కలవరపాటుకు గురిచేసింది. హాంకాంగ్ నుంచి ఢిల్లీ వస్తున్న ఎయిరిండియా విమానంలో ఈ సమస్యను గుర్తించడంతో దాన్ని వెనక్కి మళ్లించారు.

ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం ఏఐ 315 విమానం సోమవారం ఉదయం హాంకాంగ్ విమానాశ్రయం నుంచి బయల్దేరింది. మధ్యాహ్నం ఢిల్లీలో ల్యాండ్ అవ్వాల్సి ఉండగా.. మార్గమధ్యంలో విమానంలో సాంకేతిక లోపం తలెత్తినట్లు పైలట్లు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పైలట్లు ముందుజాగ్రత్త చర్యగా విమానాన్ని వెనక్కి మళ్లించారు. అదృష్టవశాత్తూ ఈ విమానం హాంకాంగ్ ఎయిర్‌పోర్టులోనే సురక్షితంగా దిగింది. ప్రయాణికులందరినీ దించేసి విమానంలో అధికారులు తనిఖీలు చేపట్టారు.

గతవారం అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిపోయి 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆ ప్రమాదంతో ప్రయాణికులు హడలెత్తిపోతుండగా శని, ఆదివారాల్లో అదే సంస్థకు చెందిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లో సమస్యలు తలెత్తి ప్రయాణికుల సహనాన్ని పరీక్షించాయి. గువాహటి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కోల్‌కతాకు వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఏకంగా 18 గంటలు ఆలస్యమైంది. ఇక, ఉత్తర్రప్రదేశ్లోని ఘజియాబాద్ నుంచి కోల్‌కతా&ఊ వెళ్లాల్సిన విమానంలో టేకాఫ్‌కు ముందే సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో కొన్ని గంటలు ఆలస్యంగా ఈ విమానం గమ్యస్థానాన్ని చేరింది.

## ప్రధాని మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం



నికోసియా: ప్రధాని నరేంద్ర మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3'ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. సైప్రస్ ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవమన్నారు. రెండు దేశాల సంస్కృతి, సోదరభావం, వసుధైక కుటుంబకం భావనకు ప్రతీక అని చెప్పారు. ఈ అవార్డును ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ గుర్తింపు ఇరుదేశాల శాంతిభద్రతలు, సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రత, శ్రేయస్సుపై పరస్పర నిబద్ధతను మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. భారత్-సైప్రస్ మధ్య ఉన్న క్రియాశీల భాగస్వామ్యం భవిష్యత్తులో కొత్త శిఖరాలను చేరుకుంటుందని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. ఇరుదేశాలు తమ దేశాల పురోగతిని బలోపేతం చేయడమే కాకుండా సురక్షితమైన, శాంతియుత వాతావరణాన్ని నిర్మించడానికి దోహదపడతాయన్నారు.

## హర్యానాలో మోడల్ దారుణహత్య



సోనిపట్: హర్యానాలోని సోనిపట్ సమీపంలో దారుణం జరిగింది. ఒక యువతిని అత్యంత కిరాతకంగా గొంతుకోసి హత్య చేసి, మృతదేహాన్ని కాలువలో పడేశారు. సదరు బాధిత యువతిని శీతల్ అనే మోడల్‌గా గుర్తించారు. కొన్ని రోజుల నుంచి శీతల్ కనిపించకుండాపోయింది. ఈమెను కిడ్నాప్ చేసి ఉంటారని శీతల్ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోని దిగిన పోలీసులు యువతికోసం గాలిస్తుండ గా, ఖండా గ్రామ సమీపంలోని కాలువలో శీతల్ మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. బాధితురాలు శీతల్.. స్థానిక ఫోక్ హర్యాన్వీ సంగీత పరిశ్రమలో మోడల్‌గా పనిచేసేది. అయితే, ఇంత కిరాతకంగా ఆ యువతని ఎందుకు హత్య చేశారనే దానిపై కారణాలు తెలియరాలేదు. నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నా రు. శీతల్ తన సోదరి నేహాతో కలిసి పానిపట్‌లో నివసిస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఈ నెల 14న, మోడల్ శీతల్.. అహర్ గ్రామంలో షూటింగ్ కోసం వెళ్లింది. ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో, బాధితురాలి సోదరి ఓల్డ్ ఇండస్ట్రియల్ పోలీస్ స్టేషన్‌లో తన అక్క ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం పంపామని, నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## బాణసంచా కర్మాగారంలో పేలుడు

**ఐదుగురు మహిళా కార్మికులు మృతి**

రాజస్‌పూర్: ఉత్తర ప్రదేశ్‌లోని బాణసంచా కర్మాగారంలో సోమవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో తొమ్మిది మంది మహిళలకు తీవ్రగాయాలు అయ్యాయి. వీరందరినీ హుటాహుటిన దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించారు. అటార్సి గ్రామంలోని టపాసుల తయారీ కేంద్రంలో ఈ పేలుడు సంభవించింది. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి అత్యవసర సేవలైన అగ్నిమాపక, అంబులెన్స్, పోలీసులు భారీగా చేరుకున్నారు. చనిపోయిన వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ ఘటనపై రాజస్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ.. మధ్యాహ్నం 12 గంటలకు అటార్సిలోని లైసెన్స్ పొందిన బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించిందని తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు, అంబులెన్స్, అగ్నిమాపక దళం ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళా కార్మికులు మరణించారు. తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాం. మృతదేహాలకు పోస్ట్‌మార్టం జరుగుతోంది. పేలుడు వెనుక గల కారణాన్ని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

# ఇది యుద్ధాల శకం కాదు

## - సైప్రస్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ



ఆపరేషన్ సిందూర్ సమయంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ పోరాటానికి నిరంతరం మద్దతు ఇచ్చినందుకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్‌కు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం వల్ల పశ్చిమాసియాలో తలెత్తుతున్న ఉద్రిక్తతలపై ఇరువురు చర్చించుకున్నట్టు తెలిపారు. పశ్చిమాసియా, యూరప్‌లో కొనసాగుతున్న సంఘర్షణలపై ఆందోళన వ్యక్తం చేశారు. చర్చల ద్వారానే సమస్యలకు శాంతియుత పరిష్కారం పొందవచ్చన్నారు. ఈయూ అధ్యక్ష పదవి సైప్రస్‌కు రావడంపై ఆ దేశానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆ దేశ నాయకత్వంలో ఈయూతో భారత్‌కు మరింత మెరుగైన సంబంధాలు ఏర్పడతాయన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కోసం ఆ దేశం ఈయూ మద్దతు సాధిస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు.

సరికొత్త అధ్యాయం లిఖించేందుకు సువర్ణావకాశం..

ఈ పర్యటనను ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో సరికొత్త అధ్యాయం లిఖించేందుకు సువర్ణావకాశంగా ప్రధాని మోదీ పేర్కొన్నారు. సైప్రస్‌కు భారత్ అత్యంత విశ్వసనీయ దేశమన్నారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలనపై పరస్పర విశ్వాసం ఇరుదేశాల సంబంధాలకు బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. సైప్రస్ ప్రభుత్వంతో రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ, పునరుత్పాదక ఇంధనంవంటి రంగాలలో సహకారం గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. ఇరు దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలను ఎలా బలోపేతం చేయాలనే విషయాలపైనా తాము మాట్లాడుకున్నామన్నారు. సైప్రస్ యోగా, ఆయుర్వేదం ప్రజాదరణ పొందుతుండడం ఆనందంగా ఉందన్నారు. వీలైనంత త్వరగా భారత్‌ను సందర్శించాల్సిందిగా సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్‌ను మోదీ ఆహ్వానించారు. భారతీయులకు సైప్రస్ మంచి పర్యాటక ప్రాంతమని.. ఇరుదేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులను తీసుకువచ్చేలా చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.

ప్రధాని మోదీ ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్నారు. ఆయనకు లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆ దేశాధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ సాదర స్వాగతం పలికారు. రెండు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని సైప్రస్‌కు వెళ్లడం ఇదే తొలిసారి. మోదీని అక్కడి ప్రభుత్వం ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3'తో సత్కరించింది. ఈ పర్యటన అనంతరం.. ప్రధాని మోదీ కెనడావెళ్లి అక్కడ జరగనున్న జీ7 సదస్సులో పాల్గొంటారు. అక్కడి నుంచి క్రొయేషియా పర్యటనకు వెళ్తారు.

# ఇజ్రాయెల్‌లోని యూఎస్ ఎంబసీపై ఇరాన్ క్షిపణి!

ఇరాన్ ప్రయోగించిన క్షిపణుల్లో ఒకటి టెల్‌అవీవ్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాన్ని తాకింది. ఈ ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకొంది. ఈ దాడిలో కార్యాలయం స్వల్పంగా దెబ్బతింది. ఈ విషయాన్ని అమెరికా దౌత్యవేత్త మైక్ హకేబీ ధ్రువీకరించారు. అయితే ఈ ఘటనలో సిబ్బంది ఎవరూ గాయపడలేదని వెల్లడించారు. టెల్ అవీవ్, జెరుసలెంలోని కార్యాలయాలు మూసే ఉంటాయని ఎక్స్‌లో పోస్టులో పేర్కొన్నారు.




**తెహ్రాన్‌వాసులు మూల్యం చెల్లిస్తారు..**

తమ పౌరులపై ఇరాన్ చేస్తోన్న దాడులకు టెహ్రాన్ నగర ప్రజలు మూల్యం చెల్లించుకోవాలని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఖట్జ్ ప్రకటించారు. గత రాత్రి ఆ దేశం చేసిన దాడిలో ఐదుగురు మరణించగా.. డజన్లకొద్దీ పౌరులు గాయపడ్డారన్నారు. ఈసందర్భంగా ఇరాన్ సుప్రీంనేత ఖమేనీని ఉద్దేశించి ఖట్జ్ తన టెలిగ్రామ్ ఛానెల్లో ఓ పోస్టు పెట్టారు. "గర్వంనిండిన ఆ నియంత ఇప్పుడు హంతకుడిలా మారాడు. ఉద్దేశపూర్వకంగానే మా సైన్యాన్ని భయపెట్టి ఆపరేషన్‌ను నిలిపివేయించాలనే ఉద్దేశంతో మా పౌరుల గృహాలను లక్ష్యంగా చేసుకొంటున్నాడు. టెహ్రాన్‌వాసులు దీనికి అతిత్వరలోనే మూల్యం చెల్లిస్తారు" అని హెచ్చరించారు. ఇరాన్ ఆయుధ తయారీ కర్మాగారాల సమీపంలో నివసించే పౌరులు వెంటనే ఆ ప్రదేశాలను ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ 'ఎక్స్'లో పేర్కొంది. ఇదిలావుంటే, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య దాడులు కొనసాగుతున్నాయి. టెల్‌అవీవ్ ఫైటర్ జెట్లు ఇరాన్ ఐఆర్‌జీసీకి చెందిన ఖుద్స్ ఫోర్స్ హెడ్‌క్వార్టర్‌ను లక్ష్యంగా చేసుకొన్నాయి. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఈ దళం ఎన్నో కోవర్ట్ ఆపరేషన్లు నిర్వహించిందని ఐడీఎఫ్ ప్రతినిధి వెల్లడించారు. ఇక ఇరాన్ జరిపిన క్షిపణి దాడిలో సెంట్రల్ ఇజ్రాయెల్‌లోని పవర్ గ్రిడ్ తీవ్రంగా దెబ్బతింది. ఈ విషయాన్ని ఆ దేశ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ ధ్రువీకరించింది. దీంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా జాగ్రత్తలు చేపడుతోంది. త్వరలోనే విద్యుత్తు సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు. ఇక కీలక ఓడరేవు నగరమైన హైఫా లక్ష్యంగా చేసుకొని ఇరాన్ దాడులు చేస్తోంది. తాజాగా అక్కడ చమురు నిల్వలు, ఇతర భవనాలను లక్ష్యంగా చేసుకొంటోంది. నేటి తెల్లవారుజామున అక్కడి రిఫైనరీపై ఇరాన్ క్షిపణులు విరుచుకుపడ్డాయి.

# మమ్మల్ని తీసుకెళ్లండి!

## - ఇరాన్‌లో భారతీయ విద్యార్థుల భయాందోళన



ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ఇరాన్ దద్దరిల్లుతోంది. పేలుడు శబ్దాలు, సైరన్ల మోతతో నిరంతరం అట్టుడుకుతోంది. దీంతో అక్కడ చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తాము నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా తమను స్వదేశానికి తీసుకెళ్లాలని భారత ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. "శుక్రవారం తెల్లవారుజామున భారీ పేలుడు శబ్దాలతో నిద్రలోనుంచి ఉలిక్కిపడి లేచా. నాతోపాటు చాలామంది బేస్‌మెంట్‌కు పరుగులు తీశాం. అప్పటినుంచి మాకు నిద్రలేని రాత్రులే మిగిలాయి. ప్రతి రాత్రి పేలుడు శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. మేం ఉంటున్న ప్రాంతానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలోనే పేలుడు సంభవించినట్టు తెలిసింది" అని భారతీయ వైద్య విద్యార్థి ఇంతిసాల్ మొహిదీన్ ఆందోళన వ్యక్తం చేశాడు.

22 ఏళ్ల ఇంతిసాల్.. టెహ్రాన్‌లోని షాహిద్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. ఈ ఒక్క వర్సిటీలోనే తనతోపాటు దాదాపు 350మంది భారతీయ విద్యార్థులున్నారని తెలిపాడు. "దాడుల నేపథ్యంలో భారత ఎంబసీ మాతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంది. కానీ, మేం చాలా భయపడుతున్నాం. స్వదేశానికి తిరిగి రావాలనుకుంటున్నాం. పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారకముందే మమ్మల్ని తరలించాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాం" అని ఆ వైద్య విద్యార్థి అభ్యర్థించాడు. "ఇక్కడ పరిస్థితి ఏమీ బాలేదు. రోజూ కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయి. తాగునీటిని కూడా భద్రపరుచుకోవాలని అధికారులు చెబుతున్నారు. వైద్యులుగా మారేందుకు ఇక్కడికి వచ్చాం. కానీ, ఇప్పుడు ప్రాణాలు దక్కించుకునేందుకు ప్రయత్నించాల్సి వస్తోంది. మమ్మల్ని కాపాడండి ప్లీజ్" అని మరో విద్యార్థి ఫైజాన్ నబీ ఆవేదన వెళ్లగక్కాడు. మరికొంతమంది భారతీయ విద్యార్థులు కూడా ఇలాగే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**సురక్షిత ప్రాంతాలకు తరలించాం: విదేశాంగ శాఖ**

ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. "ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితిని టెహ్రాన్‌లో భారత ఎంబసీ నిరంతరం గమనిస్తోంది. అక్కడి భారతీయ విద్యార్థుల భద్రత కోసం చర్యలు తీసుకుంటోంది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే కొంతమంది విద్యార్థులను సురక్షిత ప్రదేశాలకు తరలించింది. మిగతావారి పరిస్థితిని కూడా ఎంబసీ అధికారులు పరిశీలిస్తున్నారు. కమ్యూనిటీ నాయకులతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం" అని విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.

పరిస్థితి మరింత తీవ్రంగా మారితే.. వారిని తరలించే అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నామని తెలిపింది. ఈ విషయమై ఇప్పటికే ఇరాన్ అధికారులతో సంప్రదింపులు జరిపింది. విద్యార్థుల తరలింపునకు భారత్ చేసిన అభ్యర్థనను టెహ్రాన్ అంగీకరించింది. ప్రస్తుతం గగనతలం మూసివేసినందున.. భూసరిహద్దుల మీదుగా తీసుకెళ్లొచ్చని ఇరాన్ విదేశీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# అతికిపోతే..అంతే!

## పాక్ రక్షణమంత్రిని ఆడేసుకుంటున్న నెటిజనులు



వినేవాడుండాలేగానీ, చెప్పేవాళ్లంతా ఖవాజాలే -అంటూ పాక్ రక్షణ మంత్రిని సోషల్ మీడియా ట్రోల్స్‌తో జనాలు ఆడేసుకుంటున్నారు. అసత్యాలు ప్రచారం చేయడం.. అడ్డంగా దొరికిపోవడంలో పాకిస్థాన్‌కు మించినవారు లేరన్నది ఎన్నోసార్లు రుజువైన విషయమే. భారత్ విషయంలో నిత్యం విషం చిమ్మే అక్కడి పాలకులు.. నలుగురూ నవ్వుకుంటారన్న కనీస ఇంగితం లేకుండా అబద్ధాలను అలవోకగా చెప్పేస్తుంటారు. అలాంటి వాగుడుతోనే అడ్డంగా బుక్కయ్యారు అక్కడి రక్షణ మంత్రి. దీంతో నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఆయనేం మాట్లాడారంటే.. "పాకిస్థాన్ సాంకేతికత గురించి భారత్‌కు పూర్తిగా తెలీదు. మన దేశ సైబర్ యోధులు భారత్‌పై దాడులు నిర్వహించారు. అక్కడ ఐపీఎల్ జరిగే సమయంలో హ్యాకింగ్ ద్వారా ఫ్లడ్‌లైట్లను ఆపేసి మ్యాచ్‌ను అడ్డుకున్నారు. డ్యామ్ గేట్లను కూడా హ్యాక్‌చేసి నీటిని విడుదల చేశారు. ఇదంతా పాక్ పనేనని వారు ఏమాత్రం గ్రహించి ఉండరు" అని పాకిస్థాన్ అసెంబ్లీలో రక్షణ మంత్రి ఖవాజా మహమ్మద్ ఆసిఫ్ వింత వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఆయనపై నెటిజన్లు తీవ్రస్థాయిలో ట్రోలింగ్ చేస్తున్నారు. "మే 8న ధర్మశాలలో పంజాబ్ కింగ్స్- ఢిల్లీ కాపిటల్స్ మ్యాచ్ కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. బహుశా ఆయన దానిని ఉద్దేశిస్తూ మాట్లాడారేమో".. "అసలు ఫ్లడ్‌లైట్లను ఎలా హ్యాక్ చేయగలరో మాత్రం రక్షణమంత్రి వివరించలేదు".. "విద్యుత్ సిస్టమ్‌తో వెలిగే లైట్లను ఎలా హ్యాక్ చేయొచ్చో అనే విషయం పాక్ సిలబస్‌లో ఉందా..?".. "ఆయన సైన్స్‌గురించి చదువుకోలేదనుకుంటా".. "ఈసారి స్కోరింగ్ బోర్డును హ్యాక్ చేయండి. ప్లీజ్.." "మీ కామెడీ టైమింగ్ అదిరింది సార్".. "భారత్‌పై సైబర్ దాడి చేశారా..? అరెరే తెలియలేదే".. "మరోసారి పాక్ టీమ్ ఆడే సమయంలో వారిని కూడా హ్యాక్ చేసి గెలిపించండి" అంటూ ఫన్నీ పోస్టులు పెడుతున్నారు.

## ఎన్‌పీటీనుంచి తప్పుకుంటాం: ఇరాన్



ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన దశలో టెహ్రాన్ మరో కీలక నిర్ణయం తీసుకొంది. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్పీటీ) నుంచి వైదొలగేందుకు తాము సిద్ధమవుతున్నామని ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగశాఖ ప్రతినిధి ఇస్మాయిలీ బాఘై సోమవారం వెల్లడించారు. తమ పార్లమెంట్ ఈమేరకు బిల్లును సిద్ధం చేస్తోందన్నారు. సామూహిక జనహనన ఆయుధాల తయారీని తమ దేశం ఎప్పుడూ వ్యతిరేకిస్తుందన్నారు. ఇక ఆ దేశం అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నుంచి వైదొలగే అంశాన్ని పరిశీలిస్తోంది. ఇరాన్ 1950ల్లో నాటి రాజు షా రెజా పహ్లవీ నేతృత్వంలో అణు కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. దీనికి అమెరికా సాయం చేసింది. 1958లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థలో సభ్యత్వం పొందింది. ఎన్పీటీ ఒప్పందంపై ఇరాన్ 1968లో సంతకం చేయగా.. 1970లో దాని చట్టసభ ఆమోదించింది. దీని ప్రకారం ఆ దేశం అణ్వస్త్రాలు తయారు చేయకూడదు. 1970లో ఒప్పందం అమల్లోకి వచ్చింది. దీనిపై సంతకాలు చేసిన దేశాలు అణ్వాయుధాల తయారీ, సంపాదించడం, బదిలీ వంటివి చేయకూడదు. ఇరాన్ ప్రస్తుతం పౌర అణుకార్యక్రమం ముసుగులో ఆయుధాలు అభివృద్ధి చేస్తోందన్నది ఇజ్రాయెల్ ఆరోపణలు. మరోవైపు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ కూడా టెహ్రాన్ అవసరమైన దానికంటే ఎక్కువగా యురేనియంను శుద్ధి చేస్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో అణుబాంబు తయారీకి ఇరాన్ చేరువైందనే అనుమానంతో ఇజ్రాయెల్ ముందస్తు దాడులను మొదలుపెట్టింది. ఇప్పటి వరకు నతాంజ్ సహా పలు అణుకేంద్రాలను ఆ దేశం ధ్వంసం చేసింది. దీంతోపాటు డజను మందికిపైగా అణుశాస్త్రవేత్తలను కూడా దాడుల్లో మట్టుబెట్టింది.



# ఆ సృష్టికర్తలెవరో నాకు తెలుసు

బాలీవుడ్‌కు చెందిన ఒక నటుడితో సినిమా సెట్లోనే తన పెళ్లి జరిగిందంటూ కొన్నేళ్ల క్రితం జరిగిన ప్రచారంపై నటి జెనీలియా స్పందించారు. ఆయా వార్తలు ఎవరో సృష్టించారో తనకు తెలుసన్నారు. వారే దీనికి సమాధానం చెప్పాలన్నారు. “బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం, నేను గతంలో ఓ ప్రాజెక్ట్ కోసం కలిసి వర్క్ చేశాం. ఆ సినిమా సెట్లో అనుకోకుండా మా పెళ్లి జరిగిందంటూ అప్పట్లో విపరీతమైన ప్రచారం జరిగింది. అది కేవలం ప్రచారం మాత్రమే. అందులో ఎలాంటి వాస్తవం లేదు. మాకు పెళ్లి జరగలేదు. కొంతమంది పీఆర్‌లు ఇలాంటి వార్తలను సృష్టించారు. కాబట్టి, ఇలాంటి వార్తలు ఎందుకుప్రచారం చేశారో వారినే అడగండి” అని జెనీలియా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. జెనీలియా – జాన్ అబ్రహం కలిసి వర్క్ చేసిన చిత్రం ‘ఫోర్స్’. 2011 సెప్టెంబర్ నెలలో ఇది విడుదలైంది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో జాన్ జెనీలియా వివాహం జరిగిందనే వార్తలు అప్పట్లో తెగ చక్కర్లు కొట్టాయి. సీన్‌లో భాగంగా పంతులుగారు వీరిద్దరికీ నిజమైన పెళ్లి చేసేశారని పలువురు మాట్లాడుకున్నారు. ఆ సమయంలో దీనిగురించే సినీ ప్రియులు మాట్లాడుకున్నారు. ఆ కథనాలకు చెక్ పెడుతూ ఆ తర్వాత ఏడాదిలోనే జెనీలియా వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. నటుడు, తన స్నేహితుడు రితేశ్ దేశముఖ్‌తో ఆమె వివాహం జరిగింది. వివాహం తర్వాత కూడా ఆమె అడపాదడపా చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నారు. ఆమె కీలక పాత్రలో నటించిన ‘సితారే జమీన్ పర్’ విడుదలకు సిద్ధంగా ఉంది. ఆమిర్ ఖాన్ హీరోగా నటించిన ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది.




# ది రాజా సాబ్.. టీజర్ వచ్చేసింది



ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ ‘ది రాజా సాబ్’. డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న సినిమా కోసం ప్రభాస్ అభిమానుల ఎదురు చూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ టీమ్ తాజాగా టీజర్ను విడుదల చేసింది. ప్రభాస్ వింటేజ్ లుక్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు. హారర్ ఎలివేషన్స్, ఫన్నీ డైలాగులతో ఆసక్తికరంగా టీజర్ ఉంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మారుతి మాట్లాడుతూ.. “ఈరోజు ఆనందంతో మాటలు రావడం లేదు. గోపీచంద్ ‘పక్కా కమర్షియల్’ చేస్తున్నప్పుడు.. ఓరోజు యువీ వంశీ నా వద్దకువచ్చి.. ‘ప్రభాస్‌తో సినిమా చేస్తావా? అని అడిగాడు. అవకాశం వస్తే ఎందుకు చేయనన్నాను. ప్రభాస్ నిన్ను ముంబయి రమ్మన్నాడు అని చెప్పగానే వెళ్లా. నేను తెరకెక్కించిన ‘ప్రేమకథా చిత్రమ్’, ‘భలే భలే మగాడివోయ్’ తనకెంతో ఇష్టమని చెప్పారు. అలాంటి సినిమా చేయాలని ఉందన్నారు. కొన్ని రోజులకు ‘పక్కా కమర్షియల్’ విడుదలైంది. సరిగ్గా ఆడలేదు. దీంతో అప్పటికే కమిట్ అయిన ప్రొడ్యూసర్ వెనక్కి వెళ్లిపోయారు. దాంతో ఈ ప్రాజెక్ట్ ఆపేద్దామని నిర్ణయించుకొని వంశీకి విషయం చెప్పా. అదే రోజు సాయంత్రం ప్రభాస్ నుంచి ఫోన్ వచ్చింది. నేను చెప్పిన కథ గురించి ఆయన ఎంతో ఉత్సాహంగా మాట్లాడారు. ఆయనకు నాపై ఎంత నమ్మకం ఉందో అప్పుడే అర్థమైంది. ఈ సినిమా ఎలాగైనా చేయాలనిపించింది. ప్రభాస్‌తో హారర్ కామెడీ చిత్రమంటే ఇంట్లో వాళ్లు కూడా సందేహం వ్యక్తంచేశారు. ఎంతో శ్రమించి ఈరోజు ‘ది రాజా సాబ్’గా మీ ముందుకు వచ్చాం. ఇది నాకు ఎమోషనల్ డే. మా సినిమా మొదలైనప్పుడు ‘మారుతితో సినిమా అవసరమా’? అని ఆయన్ని ఎంతో మంది అడిగారు. ఎంతమంది ఎన్ని మాటలన్నా ఆయన మాత్రం నన్ను నమ్మారు.

అభిమానుల కోసం వింటేజ్ డార్లింగ్, పాన్ ఇండియా బుజ్జిగాడిని చూపించాలనుకున్నాం. హీరోయిన్స్ లేక డ్రైగా ఉన్న ఆయన లైఫ్ లో ముగ్గురు హీరోయిన్లను తీసుకువచ్చాం (నవ్వులు). టీజర్‌తో ఈ ప్రపంచాన్ని పరిచయం చేశామంతే. సినిమా ఎలా ఉంటుందో మీ ఊహకు ఏమాత్రం అందదు. క్వాలిటీ కంటెంట్ ఇవ్వడానికి మేము ఎంతో శ్రమిస్తున్నామన్నారు.

## ఓటీటీ చిత్రంగా ‘ఉప్పు కప్పురంబు’



కీర్తిసురేశ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘ఉప్పు కప్పురంబు’. నటుడు సుహాస్ కీలక పాత్ర పోషించారు. సెటైరికల్ కామెడీ డ్రామాగా ఐవీ శశి రూపొందిస్తున్నారు. రాధికా ఎల్ నిర్మిస్తున్నారు. వసంత్ మురళీకృష్ణ మరింగంటి కథని అందించారు. అమెజాన్ ప్రైమ్ ఒరిజినల్ మూవీగా ఇది సిద్ధమైంది. తాజాగా ఈ సినిమా స్ట్రీమింగ్ డేట్‌ను ఓటీటీ సంస్థ ప్రకటించింది. జులై 4నుంచి ఇది స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుందని చెప్పింది. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఇది ప్రేక్షకులను అలరించనుంది. ఒక గ్రామం అసాధారణమైన సంక్షోభాన్ని ఎదుర్కోవడం.. అక్కడి ప్రజలు దానిని ఏవిధంగా పరిష్కరించుకుంటారనే కథనంతో ఈ సినిమా సిద్ధమైందని టాక్.

# సమ్‌థింగ్ స్పెషలట!

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్.. లైగర్, డబుల్ ఇస్మార్ట్‌వంటి డిజాస్టర్ల తర్వాత తన కొత్త సినిమా బెగ్గర్‌ని విజయ్ సేతుపతి హీరోగా ప్రకటించాడు. ఇప్పటి వరకూ పూరినుంచి వచ్చిన అన్ని చిత్రాల కంటే.. ఈ సినిమా చాలా భిన్నంగా ఉండబోతుందని తెలుస్తోంది. ఈ సినిమా పూరి కెరీర్‌లో ఓ గర్వకారణంగా ఉంటుందని తెలుస్తోంది.

మొత్తానికి ఇప్పటి వరకూ పూరి రాసిన స్క్రిప్ట్‌లు అన్నింటికీ ఈ సినిమా స్క్రిప్ట్ భిన్నమైందట. అన్నట్టు విజయ్ సేతుపతి పాత్రలో మూడు కోణాలు ఉంటాయట. మొత్తానికి పూరి ఈసారి కొత్తగా ట్రై చేస్తున్నాడు. అయితే, పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా వచ్చిన “డబుల్ ఇస్మార్ట్” ఆశించిన స్థాయిలో పాజిటివ్ టాక్‌ను తెచ్చుకోలేకపోయింది. ముఖ్యంగా పూరి గత సినిమాలతో పోల్చుకుంటే.. ఈ సినిమాలో బలమైన కంటెంట్ మిస్ అయ్యిందంటూ కామెంట్స్ వినిపించాయి. ఈ నేపథ్యంలో పూరి, విజయ్ సేతుపతి కోసం ఎలాంటి కథను రాశాడో చూడాలి.



# ‘కన్నప్ప’ను వీక్షించిన రజనీ



మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘కన్నప్ప’. ఈ చిత్రాన్ని అగ్ర కథానాయకుడు రజనీ కాంత్ వీక్షించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మంచు విష్ణు తాజాగా ఎక్స్‌వేదికగా పోస్ట్ పెట్టారు. రజనీకాంత్‌తో కలిసి దిగిన పలు ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. “రజనీకాంత్ అంకుల్ రాత్రి ‘కన్నప్ప’ చిత్రాన్ని చూశారు. సినిమా చూశాక ఆయన నన్ను ప్రేమగా ఆలింగనం చేసుకున్నారు. తనకు ‘కన్నప్ప’సినిమా ఎంతగానో నచ్చిందని నాతో చెప్పారు. ఒక నటుడిగా ఈ క్షణం కోసం నేను 22 ఏళ్లనుంచి ఎదురుచూస్తున్నా. ఈ రోజు నాకెంతో సంతోషంగా ఉంది. ఈనెల 27న సినిమా విడుదల కానుంది. పరమశివుడి లీలను మీఅందరి కీ చూపిం చేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా” అని మంచు విష్ణు పేర్కొన్నారు. ఇదే విషయంపై మోహన్‌బాబు పోస్ట్ పెట్టారు. “జూన్ 15(ఆదివారం)తో మా సినిమా ‘పెదరాయుడు’ విడుదలై 30 ఏళ్లు అయిం ది. అదే రోజున నా ఆప్త మిత్రుడు రజనీకాంత్ తన కుటుంబసభ్యులతో కలిసి ‘కన్నప్ప’ చిత్రాన్ని వీక్షించారు. సినిమా చూసిన తర్వాత ఆయన చూపించిన ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేను. థాంక్యూ మిత్రమా” అని అన్నారు.

శివ భక్తుడు కన్నప్ప జీవితాధారంగా రూపొందిన సినిమాలో ప్రభాస్, మోహన్ బాబుతోపాటు మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, కాజల్ అగర్వాల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో ఓపాత్ర కోసం రజనీ కాంత్‌ను తీసుకోవాలనుకున్నానని ఇటీవల మంచు విష్ణు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. మోహన్ బాబు పాత్ర కాంబినేషన్లో మరో క్యారెక్టర్ అనుకున్నామని, దాని కోసం రజనీకాంత్‌ని ఎంపిక చేద్దామనుకున్నానని తెలిపారు. కథకు సంబంధం లేకుండా ఆ ట్రాక్ ఎక్కువైపోతుందేమోనన్న రచయితల అభిప్రాయంతో ఆ పాత్రను తొలగించా మని తెలిపారు.